విద్యానికేతన్ గుణదల విజయవాడ-5 PHONE: 72227
* తెలుగు, ఇంగ్లీషు మీడియంలో నర్సరీ నుండి మెట్రిక్ వరకు శిక్షణ.
* సకల సౌకర్యములతో హాస్టలు వసతి.
* మే 15 వ తేదీ నుండి ఎడ్మిషన్స్ ప్రారంభము

ఉదయం ... 304468

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ శనివారం 18-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61 సంచిక : 46 పుటలు : 4 వెల : 18 పైసలు

1898 నుండి ప్రసిద్ధి గాంచినది పండితులు డి.గోపాలాచార్యులవారి జీవామృతం ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు.17

చర్చలద్వారా రైల్వేసమ్మె పరిష్కారానికి అవకాశాలు కనిపించని పరిస్థితి

న్యూఢిల్లీ మే 17: రైల్వే సిబ్బంది సమ్మె ప్రారంభమై నేటికి పది రోజులైంది. అయినప్పటికీ పంచదింపుల ద్వారా సమ్మెను అంతం చేయడానికి ఇంతవరకు ఎలాంటి కదలిక కనిపించలేదు.

ప్రధాన మంత్రిని కలుసుకుని చర్చిస్తామని ప్రతిపక్ష నాయకులు నిన్నటే కోరారు. ప్రధాని ఆహ్వానం కోసం వీరు ఇప్పటికీ ఎదురు చూస్తునే వున్నారు.

నేటి ఉదయం కేంద్ర మంత్రివర్గంలోని రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశమై రైల్వే సమ్మె తాజా పరిస్థితిపై చర్చించింది. సమ్మె విఫలమైనదని సిబ్బంది అధిక సంఖ్యలో పనులకు హాజరవుతున్నారని రైల్వే అధికారులు చెబుతున్నారు.

గత రెండు రోజులలోను ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతిని రెండు సార్లు కల్సి చర్చించారు. సోమవారంనాడు ఆయనను కలుసుకుని రైల్వేసమ్మె పరిష్కారంలో జోక్యం చేసుకోవలసిందిగా కోరారు. నిన్న సెకుర్యులరిస్ట్ లేబర్ యూనియను నాయకులు ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతిని కలుసుకున్నారు.

బుధవారం నాడు రాష్ట్రపతి ప్రధాన మంత్రితోను జగ్జీవన్‌రామ్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌తోను 20నిముషాలపాటు చర్చించారు.

ప్రభుత్వానికి ఆయన ఏమి సలహా చెప్పినదీ తెలియ రాలేదు. కాని రైల్వే సిబ్బంది అసంతృప్తి లేకుండా తిరిగి పనులలోకి రావడానికి వీలైన మార్గాలను అన్వేషించాలని రాష్ట్రపతి సూచించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ ఎం. పిలు కొందరు రాష్ట్రపతిని కలుసుకుని రైల్వే సమ్మె రాజకీయాల్లో శాలతో కూడినదని చెప్పారు.

సడలింపు దోరణిలో పరిష్కారానికి రావాలని అంతేతప్ప సమ్మెను విస్తృతపరచి లేదా అణచివేయడం ద్వారా పరిష్కారాన్ని సాధించరాదని రాష్ట్రపతి ప్రభుత్వానికి సలహా యిచ్చారని ప్రతిపక్ష నాయకులు అన్నారు.

సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే శ్రీ జగ్జీవన్‌రామ్, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రభృతులతో సంభాషణలు జరిపారు.

వేతన స్కేళ్ళు,బోనస్ సమస్యను ప్రభుత్వం పరిశీలించగలదని హామీ ఇస్తూ ఏదో ఒక విధంగా ప్రధాన మంత్రి ప్రకటన చేయాలని ప్రతిపక్ష నాయకులు కోరుతున్నారు.

సమ్మె విరమణకు ఇలాంటి ప్రకటన తోడ్పడగలదని లోక్‌సభలో ఆవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగుతున్న సందర్భంలో కొంత మంది ప్రతిపక్ష సభ్యులు ప్రధాన మంత్రికి సూచనలు పంపారు. కాని ఈ రెండు సమస్యలపై లొంగడానికి ప్రభుత్వం నిరాకరించింది.

శ్రీ చైతన్య అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17 : శ్రీ ఎ. వి. కె. చైతన్య, రైల్వే సిబ్బంది పోరాట ప్రాంతీయ సమన్వయ సంఘం కన్వీనర్‌ను ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద నేటి ఉదయం గం. 10.15 లకు సికిందరాబాద్‌లోని రైల్వే నిలయంవద్ద అరెస్టుచేశారు.

పోలీసుల కథనం ప్రకారం శ్రీ చైతన్య రైల్వే ఆఫీసుకువెళ్ళి పనులలో పున్న సిబ్బందిని సమ్మెలో పాల్గొనమని చెప్పడానికి వెడుతూ వుండగా శ్రీ కే. రాధాకృష్ణమూర్తి డిప్ స్పెక్టరు శ్రీ వి. మల్లారెడ్డి సబ్—ఇన్ స్పెక్టర్ అరెస్టు చేశారు.

నేడే సెనిగల్ అధ్యక్షుని రాక

న్యూఢిల్లీ, మే 17 : సెనిగల్ అధ్యక్షుడు లియోపోల్డ్ సీడర్ సెంఘార్ ఈ నెలలోనే మరో భారత్‌లో 9 రోజుల పర్యటనకుగాను శనివారము ఇక్కడకు వస్తున్నారు. శ్రీ సెంఘార్ ప్రసిద్ధ రచయిత. సాహిత్య అకాడమీవారు ఆయనకు ఆనరరీ ఫెలోషిప్ బహూకరిస్తున్నారు. 26వ తేదీన ఆయన ఇక్కడ నుంచి ఢాకా వెళ్లి నాలుగు రోజులు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తారు.

స్థానిక సంస్థల నుంచి మండలికి పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థులు

హైదరాబాద్, మే 17 : స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి శాసనమండలికి జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లను నేడిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

శ్రీకాకుళంజిల్లా : శ్రీ వి. శ్రీరాములు నాయుడు, ఆర్.వి.జి.కె. రంగారావు, విశాఖపట్నం, శ్రీ ఎ. ఎల్. ఎన్. రాజు, శ్రీ ఆర్. అచ్చుపాత్రుడు, నల్గొండజిల్లా : శ్రీ వి. పురుషోత్తమరెడ్డి, వరంగల్ జిల్లా : శ్రీ వి. వెంకటరెడ్డి, కరీంనగర్ జిల్లా : శ్రీ ఇ. గోపాలరావు, అదిలాబాద్ జిల్లా: శ్రీ ముఖాసర్ షా, నిజామాబాద్ జిల్లా : శ్రీ పి. లింగారెడ్డి.

నామినేషనలు దాఖలు చేయడానికి ఆఖరు తేది మే 21, అవసరమయితే జూను 15న ఎన్నికలు జరుగుతాయి.

టిటో తిరిగి ఎన్నిక

బెల్‌గ్రేడ్, మే 17: యుగోస్లావియాకు యావజ్జీవిత అధ్యక్షునిగా మార్షల్ టిటోను పార్లమెంటు నిన్న తిరిగి ఎన్నుకున్నది. టిటోకు ఇప్పుడు 81 సంవత్సరాలు.

గుంతకల్ నుంచి గత ఎనిమిది రోజులుగా ఇనుప ఖనిజం రవాణా లేని పరిస్థితి

మద్రాసు, మే 17 : దక్షిణ రైల్వేలో గుంతకల్ నుంచి ఇనుపఖనిజం రవాణా గత ఎనిమిది రోజులుగా నిలిచిపోయింది. రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య దక్షిణ మండలం కన్వీనర్ శ్రీ ఎం. నరసింహారావు తెలియజేశారు.

గుంతకల్, ఉపకోట, వైజాగూరు, తుమకూరు, మరుకై డివిజన్‌లలో రైల్వే ఉద్యోగులు పూర్తిస్థాయిలో ఆందోళనను నిర్వహిస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మద్రాసు ప్రాంతంలో పనివాడంతా తక్కువమంది సమ్మెలో పాల్గొంటున్నారన్న వాదం పూర్తిగా తప్పులని సెరంబూర్ వర్క్‌షాపులలోని 9 వేల మంది ఉద్యోగులు కూడా సమ్మెలో వున్నారని ఆయన అన్నారు.

కేరళ పెంకుల పరిశ్రమకు దెబ్బ

కొచిను, మే 17 : రైల్వే సమ్మెమూలంగా కేరళలోని పెంకుల పరిశ్రమ ఇబ్బందులకు లోనయింది.

ఆ పరిశ్రమ ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ పేరు నుంచి ముడిసరుకు, గుజరాత్ తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ 15 వ్యాగన్ల పెంకులు రవాణా అయ్యేవని, గత 20 రోజులుగా ఈ రవాణా పూర్తిగా స్తంభించిపోయిందని అన్నారు. పరిస్థితిని ఇదేవిధంగానే కొనసాగినట్లయితే అనేకమందికి ఉపాధి పోగొడుతుందని తాము భయపడుతున్నామన్నారు.

పేరుకుపోతున్న కొబ్బరి, మిరియాల విల్వలు

కోజికోడ్ మే 17 : రైల్వేసమ్మెమూలంగా ఇక్కడ గోదాములలో కొబ్బరిపాపాయల నిలువగల కొబ్బరి నిల్వలు,పెద్దఎత్తున మిరియాల నిల్వలు పేరుకొని పోతున్నాయని, మలబార్ ఉత్పత్తుల వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఏ. అబ్దుల్‌కుట్టి చెప్పారు.

కొద్దిమంది వర్తకులు లారీలలోబోబాయి కొబ్బరినిరవాణాచేస్తున్నప్పటికీ,రవాణా ఛార్జీలు అధికంగా వుండడంవల్ల చాలా మంది అవసరమేలేక పోతున్నారని ఆయన అన్నారు.

రైల్వేసమ్మె ప్రారంభమయిన తరువాత కొబ్బరిధర క్వింటాల్‌కు 100 రూపాయల తగ్గిపోయింది. కొబ్బరికాయలబోకు ధరలు కూడా పడిపోయాయి.

ఇదిలా వుండగా 25 లక్షల రూపాయల విలువయిన కొబ్బరిపిచు ఉత్పత్తులు నిల్వ పడివున్నాయని పెక్కు చిన్న విభాగాలు మూతపడే ప్రమాదం ఏర్పడిందని కొబ్బరిపిచు వర్తకుల సంఘం ప్రతినిధి చెప్పారు.

కొజికోడ్‌లో 10 లక్షల విలువయిన కర్రపెండలం కూడా రవాణా సదుపాయాలు లేక నిల్వపడివున్నది. పెక్కు నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యంగా కాయధాన్యాల ధరలు గత వారం రోజులలో 25 శాతం వరకు పెరిగిపోయాయి.

కేరళ మంత్రివర్గానికి ముప్పులేదు : కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం అభిప్రాయం

న్యూఢిల్లీ మే 17 : కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోని నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలిసి కొనికేరళలోని రాజకీయ పరిస్థితినివివరించారు.

రాష్ట్రంలోని మిశ్రమ మంత్రి వర్గంలో భాగస్వాములు అయిన ముస్లింలీగ్‌లో చీలిక ఏర్పడి అరుంగరు శాసనసభ్యులు ప్రతిపక్షంలో కూర్చోవాలని నిర్ణయించడంవల్ల అధికార పక్షానికి శాసనసభలో మెజారిటీ లేని పరిస్థితి ఏర్పడింది.

శ్రీ ఆంటోని వెంట రాష్ట్ర హోం మంత్రి శ్రీ కరుణాకరన్ పార్లమెంటుసభ్యుడు శ్రీ వి. రవి ఉన్నారు.

రాష్ట్రంలోని పరిస్థితి అనిర్దిష్టంగా ఉన్నప్పటికీ మిశ్రమ మంత్రివర్గానికి ముప్పు లేదని కేరళ కాంగ్రెస్ నాయకులు ప్రధానికి చెప్పినట్లు తెలుస్తోంది. ముస్లింలీగ్‌లో ఏర్పడిన సంక్షోభం పరిష్కారం కాగలదనే తమ విశ్వాసమని చెప్పారు.

కేరళ మిశ్రమ మంత్రివర్గానికి ఇప్పుడు వెంటనే ఎలాంటి ముప్పులేదని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని క్లిష్ట ఆహార పరిస్థితిని గురించి కూడా కేరళ నాయకులు ప్రధానికి వివరించారు. కేంద్ర ప్రభుత్వం పెద్దగా సహాయం చేయవలసి ఉన్నదని తెలిపారు.

కేరళ నాయకులు కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మను కూడా కలిసి కొంటూరు.

"దేశంలో ఆహార పరిస్థితి భయానకంగా ఏమీ లేదన్నారట శ్రీ సింధే!
"బహుశా ఆయనకేమో !"

ఢిల్లీలో రైల్ సిబ్బంది 444 మంది అరెస్టు

న్యూఢిల్లీ, మే 17 : రైల్వే సమ్మె సందర్భంగా న్యూఢిల్లీలో ఇంతవరకు 444 మంది రైల్వే ఉద్యోగులు దేశరక్షణ నిబంధనలు, ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు అయినట్లు అధికారవర్గాలు పేర్కొనాయి. గృహాలనుంచి గెంటివేసే నోటీసులు 25 మందికి జారీ అయినాయి.

పీడుగుపాటుకు తల్లి, కూతురు మరణం

కోజికోడ్, మే 17 : చెలవూర్ సమీపంలో పీడుగుపాటుకు 35 సం. వయస్సుగల తల్లి, ఆమె కూతురు మరణించారు. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తున్నవి.

జయప్రకాష్ వైఖరి : దీక్షిత్ విమర్శ

న్యూఢిల్లీ, మే 17: బీహార్ శాసనసభను రద్దు చేయాలని ప్రతిపక్షాలు, శ్రీ జయప్రకాశ్‌నారాయణ చేస్తున్న వాదాన్ని వేశ యూనియన్ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ విమర్శిస్తూ, ఈ వాదం రాజకీయోద్దేశంతో కూడినదని చెప్పారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సమావేశములో నిన్న శ్రీ దీక్షిత్ మాట్లాడుతూ గుజరాత్‌లో జరిగిన సంఘటనలను శ్రీ జయప్రకాశ్ నైతికంగా సమర్థించడం విచారకరమని అన్నారు. గుజరాత్‌లో ప్రభుత్వాన్ని పడగొట్టడానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేశారన్న విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు.

బీహార్‌లో ఆందోళనకు ప్రధాన కారణమైన ధరలను తగ్గించే విషయాన్ని గురించి ప్రభుత్వము తీవ్రంగా పరిశీలిస్తున్నదనీ, బీహార్ శాసనసభ రద్దువల్ల ఈ లక్ష్యం దెబ్బతినదనీ శ్రీ దీక్షిత్ అన్నారు.

కర్నాటక శాసన సభ్యుల జీతాల పెంపు

బెంగుళూరు, మే 17 : కర్నాటక శాసన సభ్యుల జీతం నెలకు రు. 400ల నుంచి రు. 600లకు పెంపు చేసే బిల్లు అసెంబ్లీలో ప్రతిపాదించారు. సమావేశాలకు హాజరైనందుకు ఇచ్చే అలవెన్సును రు. 25ల నుంచి రు. 31 లకు పెంచు తున్నారు. ఇందువల్ల ప్రభుత్వానికి రాగల అదనపుఖర్చు రు. 8 లక్షలని అంచనా.

దక్షిణ మధ్య రైల్వేలో దాదాపు మామూలు స్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ మే 17: దక్షిణ మధ్య రైల్వేలో దాదాపు మామూలు పరిస్థితి ఏర్పడినట్లేనని అన్ని డివిజనులలోను కలిపి 90 శాతం ఉద్యోగుల హాజరు ఉన్నదనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారికి తెలియజేశారు.

విజయవాడ డివిజన్‌లో హాజరైన ఉద్యోగుల సంఖ్య ఇంకా పెరిగిందనీ యార్డు సిబ్బంది 60 శాతం లోకోషెడ్ సిబ్బంది 67 శాతం కార్యాలయ సిబ్బంది 86 శాతం నిన్న హాజరయ్యారనీ ఆయన చెప్పారు. లాలీగుడ వర్క్‌షాపులో 3900 మంది ఉద్యోగులలో 2 వేల మంది హాజరయ్యారనీ వాల్తేరు డివిజనులో 80 శాతం హాజరు ఉన్నదనీ పాసింజర్ బళ్ళు అన్నీ ప్రయాణికులతో పూర్తిగా నిండివుంటున్నాయనీ హైదరాబాద్—మద్రాసు ఎక్స్‌ప్రెస్ రెండువైపుల 20వ తేదీనుంచి నడుస్తుందనీ ఆయన తెలిపారు.

నిన్న 388 గూడ్సుబళ్లు నడిచాయనీ నిత్యావసర వస్తువుల రవాణా సంతృప్తికరంగా ఉన్నదనీ, నిన్న 573 వాగన్ బోగ్గు, 241 వాగన్‌ల సిమ్మెంటు నింపినందుకు జరిగిందని కూడా అన్నారు.

కాజీపేట వద్ద డ్రయివర్లు అరెస్టు

ఇంతవరకు 897 మందిని అరెస్టుచేసినట్లు ఆయన తెలిపారు. కాజీపేట వద్ద 32 మంది డ్రయివర్లు, ఫైర్‌మన్‌లు ఒక గుడారంలో ఆహార వస్తువులు నిల్వచేసికొనబస చేస్తూండగా పోలీసులు దాడి జరిపి అరెస్టు చేశారని కూడా ఆయన చెప్పారు.

ఎం. పి. అరెస్టు

అసన్‌సోల్, మే 17 : శ్రీ రాజినవన ఎం.పి. సి.పి.ఎం. నాయకుణ్ణి మరి ముగ్గురితో చేర్చి ఇక్కడ పోలీసు ఆజ్ఞలను ధిక్కరించినందుకు అరెస్ట్ చేశారు. వీరిలో ఒక ఎం. ఎల్. ఏ. ఒక మాజీ ఎం. ఎల్. ఏ కూడా ఉన్నారు.

రైల్వే సమ్మె 10 వ రోజు పరిస్థితి

మద్రాసు, మే 17 : దక్షిణ రైల్వేలో సమ్మెకుపూర్వం పరిస్థితితో పోలిస్తే మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో 65 శాతం ఇప్పుడు నడుస్తున్నవని జనరల్ మేనేజర్ శ్రీ వి. రామనాథన్ నేడు విలేకరులకు చెప్పారు.

విద్యుదీకరణ చర్యలకు ప్రయత్నాలు అరుగ పనేమ్మకం కలిగేదాకకు మామూలు పరిస్థితులు నెలకొనవని, జాగ్రత్త చర్యలు తీసుకోవడం తప్పదని నొక్కివక్కాణించారు. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట, విద్యుదీకరణ చర్యకు ప్రయత్నం సంఘటన కనిపిస్తున్నదని, ఇవి తగ్గాలని కూడా వివరించారు.

రైల్వే సమ్మె సందర్భంలో పోలీసులు 1900 మందిని అరెస్టు చేసినప్పటికీ విడియులైన వారిపై బలవంతపు చర్యలు జరుగుతున్నవన్నారు.

గూడ్సురైళ్ళనడక కూడా మెరుగుపడినట్లు వివరించారు.

బొంబాయిలో

బొంబాయి, మే 17: పశ్చిమ రైల్వేలో గూడ్సు రవాణా మీటర్‌గేజిలో మామూలుగాను, బ్రాడ్‌గేజిలో 75 శాతం జరుగుతున్నదని పశ్చిమ రైల్వే ప్రతినిధి ప్రకటించారు.

బొంబాయి డివిజన్ పనివారిలో హాజరు శాతం పెరిగినదన్నారు. అదనంగా 60 రైళ్ళు నడుపడానికి ఏర్పాట్లు జరిగినవన్నారు.

కలకత్తాలో

కలకత్తా, మే 17 : సమ్మెకు పూర్వం పరిస్థితిలో రైళ్ళు నడుస్తున్నవని రైల్వే అధికారులు ప్రకటించారు సిబ్బంది హాజరు శాతం కూడా పెరిగిందన్నారు.

ఉత్తర రైల్వేలో

న్యూఢిల్లీ, మే 17 : ఉత్తరరైల్వేవారు అన్నిముఖ్యమైన మెయిల్ —ఎక్స్‌ప్రెస్ రైళ్ళు గూడ్సురైళ్ళు సజావుగా సంతృప్తికరంగా నడుస్తున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ డివిజన్‌లోని ఇరారురైళ్ళు కూడామామూలుగా నడుస్తున్నవన్నారు

బాంగ్లా భారత్ ప్రధాన మంత్రులు తమ సహాయకులతోపాటుగా సోమవారంనాడు రాష్ట్రపతిభవన్‌లో సంప్రతింపులు ప్రారంభించినదృశ్యం.

లెబనాన్‌పై ఇజ్రేల్ విమానదాడి: 40మందిమృతి

బేరూట్, మే 17: 36 ఇజ్రేలీ ఫాంటమ్ జెట్‌విమానాలు నిన్న లెబనాన్‌పై దాడి చేసి బాంబుల వర్షం కురిపించాయి.

బేరూట్, సైదా నగరాలకు పరిసరాలలో వున్న పాలస్తీనా కాందిశీకుల శిబిరాలపై ఈ దాడులు 20 నిముషాల పాటు జరిగినట్లు లెబనాన్ ప్రభుత్వం ప్రకటించింది.

బాంబులు పడటం ప్రారంభం కాగానే బేరూట్ నుంచి వెంటనే అంబులెన్సు కార్లు బయలుదేరి వెళ్ళాయి.

విమానదాడులు జరిగిన శిబిరాలలో 30 వేల మంది పాలస్తీనా వాసులు నివసిస్తున్నారు.

బేరూట్ విమానాశ్రయాన్ని గంటసేపు మూసివేశారు. ఇజ్రేలీ విమానాలు గత నాలుగు రోజులుగా లెబనాన్ దక్షిణ భాగంపై బాంబులు వేస్తున్నవి.

40 మంది మృతి

ఇజ్రేల్ విమాన దాడులలో 40 మంది మరణించగా మరి 120 మంది గాయపడ్డారని పాలస్తీనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఇజ్రేల్ ప్రకటన

టెల్‌అవీవ్, మే 17: తమ విమానాలు నిన్న మధ్యాహ్నం లెబనాన్‌లోని పాలస్తీనా కాందిశీకుల శిబిరాలపై రెండుసార్లు దాడి చేసి బాంబులు వేసినవని ఇజ్రేల్ సైనిక ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

ఇజ్రేలీ విమానాలు దాడి జరుపగలవని ముందుగానే వూహించినందున పాలస్తీనా కాందిశీకులు శిబిరాలను చాలావరకు ఖాళీ చేశారు. లేకపోతే అనర్థం హెచ్చుగా వుండేది.

ఈజిప్టు హెచ్చరిక

దక్షిణ లెబనాన్‌లోని పౌరులపై పాశవికంగా ఇజ్రేల్ విమాన దాడులు జరుపుతుంటే అరబ్ ప్రజలు చూస్తూ ఊరుకోరని ఈజిప్టు నిన్న రాత్రి ఒక ప్రకటనలో హెచ్చరించింది.

రైల్వే ఉద్యోగి సజీవ దహనయత్నం

మద్రాసు, మే 17 : ఇక్కడకు సమీపంలోని ఆవడి వద్ద రైల్వేకు చెందిన ఒక ఉద్యోగిపై కిరసనాయిలు పోసి సజీవంగా దహనం చేయడానికి గజదొంగ ప్రయత్నం జరిగింది. టింకర్‌గానచేస్తున్న కన్నన్ తన ఇంటిలో నిద్రిస్తుండగా కొందరు దుండగులు వచ్చి ఆతడిపై కిరసనాయిలుపోసి నిప్పంటించారు. కన్నన్ ముఖం, చాతీ, వెనుకభాగాలు అతడిని ఆసుపత్రిలో చేర్చారు

కన్నాపురం స్టేషన్ మాస్టర్ పై నేటి ఉదయం దవ్వుస్యం జరిగిందని, ఆయన తీవ్రంగా గాయపడ్డారని వార్తలు అందాయి.

మద్రాసులో ఉద్వాసనలు

మద్రాసు, మే 17 : దక్షిణ రైల్వేలో సమ్మె ప్రారంభమైన నాటి నుంచి 180 మంది రైల్వే సిబ్బందిని పనుల నుంచి తొలగించినట్లు రైల్వేల ప్రతినిధి ఒకరు చెప్పారు.

మద్రాసు, తిరుపతి మధ్య బస్సులద్వారా టెలిగ్రాములు

మద్రాసు, మే 17 : మద్రాసు తిరుపతి మధ్య టెలిగ్రాములను వార్తాహరులు ద్వారా పంపుతున్నారు.మద్రాస్ తిరుపతి మధ్య దూరం 160 కిలోమీటర్లు. వార్తాహరులు బస్సులలో వెళ్ళి అక్కడి టెలిగ్రాములను ఇక్కడ ఇక్కడి టెలిగ్రాములను అక్కడ అందజేసి వస్తున్నారు.

టెలిప్రింటర్ సర్వీసు విచ్ఛిన్నమవడం కారణంగా ఈ ఏర్పాటు జరిగినట్లు టెలిగ్రాఫ్ అధికారుల ద్వారా తెలియ వచ్చింది. టెలిగ్రాములను పోస్టులో పంపడం కన్న వార్తాహరులతో బస్సులలో పంపడం వల్ల వీలయినంత త్వరగా అని అందువలనని తిరుపతిలో ఒక అధికారి చెప్పారు.

తిరుపతి నుంచి మద్రాసుకు, మధ్యలో వున్న ప్రాంతాలకు రోజుకు ఒక సారి 150 నుంచి 200 వరకు టెలిగ్రాములను ఈ విధంగా పంపిస్తున్నారు. మద్రాసు నుంచి కూడా అదే విధంగా తిరుపతికి టెలిగ్రాములువస్తున్నాయని ఆ అధికారి అన్నారు.

టెలిగ్రాములు పంపడంలో ఆలస్యం కావచ్చు అనే పరిస్థితి తలెత్తుచేస్తే వారికి ముందే తెలియ పరచడంవల్ల అలాంటి టెలిగ్రాముల విషయంలో సబ్బు ముందరా యివ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. కడప, తిరుతిరణ్ వేంద్రాలవారు కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

2 వేల సం॥లో భారత్ దుస్థితి

న్యూఢిల్లీ, మే 17: క్రీస్తుశకం 2000 సంవత్సరంలో భారతీయుడు జీవాళాలో జీవం పైగా మందికి ఉండదానికి ఇళ్లు ఉండవు.

ఆహారపదార్థాలకు కొరత ఏర్పడుతుంది. మానవక్షయులు మొదలైన బలవర్ధకాహార లోపం తీవ్రంగా కలుగుతుంది. జీవకమైన వస్తువులు అందకుండా పోతాయి బరిగ్గు, ఉక్కు పెట్రోలు, సిమెంటు మొదలైనవాటికి గిరాకీ, దక్షత్రిని మించిపోయి ఉంటుంది.

సాంకేతికంగా అభివృద్ధులు జరిగితే తప్ప 2000 సంవత్సరంలో పరిస్థితి పై విధంగా దారుణంగా ఉంటుందని భారతీయ, శాస్త్ర, సాంకేతిక వ్యవహారాల సంఘానికి చెందిన నిపుణుల బృందం అభిప్రాయపడుతోంది. భావి పరిస్థితి గురించి డాక్టర్ పి.కె. రావు లాగే. డాక్టర్ బి. బోఒండర్‌లు మదింపువేశారు.

2000వ సంవత్సరంలో కాయధాన్యాల ఉత్పత్తి కనీస అవసరాలకు సరిపడదే ఉంటుంది. అయితే మాంసకృత్తులు అందిగా అభివృద్ధి చక్కెర, కాయధాన్యాలు, కొవ్వు పదార్థాలు, రైలాలు, మాంసము, పాలు, చేపలు, మొదలయినవాటికి బాగా లోటు ఏర్పడుతుంది. కొత్త వనరులు అభివృద్ధి చేయ తప్ప ఈ లోటుబాటు చివరకు అల్యూమినియమ్, క్రోమియమ్ అదృశ్యమయిపోతాయి పాదరసం, తుత్తునాగం, కాబాల్ట్ స్టాటినం, వెండి తగరం, నికిల్ మొదలయినవి అరుదయిపోతాయి భవిష్యత్తులో ఏ దేశం కూడా వీటిని విక్రయించడానికి ఇష్టపడబోదు కాబట్టి వీలయినంత త్వరలో ఈ లోటుకు ప్రత్యామ్నాయాలను కనుగొనడం అవసరమని నిపుణులు హెచ్చరించారు. ఉక్కు కూడా తగుంత ఉండదు నిమిషాలు, సత్రజని ఎరువుల ఏదో మహాద్భుతం జరిగితే తప్ప లోటు స్థితితోనే ఉంటాయి

రాష్ట్రంలో 897మంది అరెస్టు

హైదరాబాదు, మే 17: రైల్వే సమ్మె సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 897 మందిని అరెస్టు చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

25 వేల ఏళ్ల నాటి పుర్రె

భోపాల్, మే 17: మధ్యప్రదేశ్‌లో నర్సింగ్‌పూర్ వద్ద నదీ తీరాన గల ఒక గుహలో మనిషి పుర్రె కనుగొనబడింది.

విక్రమ్ విశ్వవిద్యాలయంవారి ఆధ్వర్యాన పురాతన జీవశాస్త్ర అధికారి శ్రీ వి. ఎస్. పరికర్ నర్సే జరుపుతుండగా ఈ పుర్రె బయటపడింది. ఇది సుమారు 25 వేల సంవత్సరాలనాటిది కావచ్చునని భావిస్తున్నారు.

భుట్టో ఢాకా ప్రయాణం

న్యూఢిల్లీ, మే 17 : పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఈ నెల 26వ తేదీన బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు వెడతారని పీపుల్సు పార్టీ పత్రికలుమిషనర్ ప్రానిసిట్లు పాక్ రేడియో నేడు ప్రకటించింది.

భుట్టో ఢాకా వెళ్లడానికి ముందే బంగ్లాదేశ్‌తో దౌత్య సంబంధాలు తిరిగి నెలకొల్పు కొనడం జరుగుతుందని ఈ పత్రిక పేర్కొన్నది.

బంగ్లాదేశ్‌కు మొదటి రాయబారిగా శ్రీ మహమూద్ హారూన్‌ను భుట్టో నియమించనున్నారు.

భుట్టో ఢాకా వెళ్లినప్పుడు అక్కడ బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. జూన్ 15వ తేదీన భుట్టో రష్యా వెడతారు.

గూడ్సు రైలుకు ప్రమాదం

జంషెడ్‌పూర్, మే 17 : ఆగ్నేయ రైల్వేలోని చక్రధరపూర్ డివిజనులో ఇక్కడకు 147 కిలోమీటర్ల దూరంలో ఉన్న జంట్రానీ వద్ద నేటి తెల్లవారు జామున ఒకయాంత్రం గూడ్సు వ్యాగనులు ఏర్పాటు తప్పాయి.

గూడ్సు రైలు హౌరాండి నుంచి ఉక్కు కర్మాగారాలకు ఇనుప ఖనిజాన్ని తీసుకొని వెడుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు అధికార సమాచారం తెల్పుతోంది. ఈ ప్రమాదం మూలంగా టాటానగర్ నుండా వెళ్లే రైళ్లను నిలిపివేశారు.

ట్రాలీకి ప్రమాదం

ఆగ్నేయ రైల్వేలోని రాంచీ—మూరీ విభాగంలో తాతిసిల్వాయ్, గంగాఘాట్ స్టేషన్ మధ్య గస్తీ కార్యకలాపాలతో సాగుతున్న ఒక మోటారు ట్రాలీ నేటి తెల్లవారు జామున ప్రమాదానికి గురైనదంతో నలుగురు రైల్వే ఉద్యోగులు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వోట్ ఫిఫ్టీ స్టేటులు తొలగింపబడి ఉన్నాయని అధికారులు తెలియజేశారు.

హౌరా—బరగ్‌పూర్ విభాగములో కొందరు దుండగులు గత అర్ధరాత్రి వేళ ఒక రైలును దెందిన పరికరాలను ధ్వంసం చేశారు. దానితో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలు ఆలస్యంగా జరిగాయి.

మద్రాసులో రైలు మార్గం ధ్వంసానికి విఫలయత్నం

మద్రాసు, మే 17 : వాషర్‌మాన్‌పేట, పేసిన్‌బ్రిడ్జి మధ్య రైలుమార్గాన్ని ధ్వంసం చేయటానికి నిన్న మధ్యాహ్నం విఫలయత్నం జరిగింది.

కత్తులు చేతపట్టిన ఎనిమిదిమంది వ్యక్తులు ఈ ప్రయత్నం చేశారు. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్లను వారు బెదరించారు. మిగతా గాంగ్‌మనులు కానిస్టేబుళ్లకు అండగా వెళ్లడంతో దుండగులు కొన్ని పరికరాలు వదలిపేసి పారిపోయారు.

దినపత్రికలపై భారత్ బంద్ ప్రభావం

న్యూఢిల్లీ, మే 17 : వామపక్షాలు మొన్న భారత బంద్‌ను నిర్వహించిన కారణంగా భారత రాజధాని నగరంలోను, బొంబాయి మరి ఆరు నగరాలలోను నిన్న ఉదయం దినపత్రికలు వెలువడలేదు. దేశంలోని మిగతా ప్రాంతాలలో మాత్రం వార్తాపత

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. ఏకాదశి 1974 వ సం. మే 18 శనివారం
తిథి: బ. ఏకాదశి: ఉ. 7.12, ఉత్తరాభాద్ర: ఉ. 9.49, వర్జ్యం: రా. 9.57 మొదలు 11.34 వరకు.

1974 వ సం. మే 19 ఆదివారం
ఆది: బ. ద్వాదశి: ఉ. 6.51, తెదికి: ఉ. 10.05, వర్జ్యం: లేదు.

కవలేంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

మనోజ్ఞుని యొనరించిన
సరవర ధృష్టియును తన మనంబునకగు దా
పారులకు నని సేయుకునికి
వినాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. ఏకాదశి: శనివారం

సంయుక్త ప్రకటన

—:o:—

భారతదేశం, బంగ్లాదేశ్ ప్రధాన మంత్రులు కలిసి చేసిన ప్రకటనలో స్నేహభావం స్పష్టంగాకనిపిస్తూనే ఉంది. శ్రీమతి ఇందిరాగాంధి, షేక్ ముజిబుర్ రహ్మాన్‌లుకూడా ఒకరి నొకరు ప్రశంసించుకున్నారు. ఎల్లలకి సంబంధించిన పేచీల విషయంలో చాలవరకు ఒప్పందం కుదిరిందని తెలుస్తోంది. భారతదేశం బంగ్లాదేశ్‌కి వాణిజ్యం, పరిశ్రమల విషయంలో భారీగా సహాయం చెయ్యటానికి ఒప్పుకుంది. ఫరక్కా బారేజీ పేచీ మాత్రం అంత తేలికగా పోకపోవచ్చునని ప్రధాన మంత్రుల ప్రకటన సూచిస్తోంది. ఈ బారేజీ సమస్య చాలా కాలంగా వేధిస్తున్నదేకాని పాకిస్తాన్ రెండు ముక్కలయిన తరువాత పరిష్కారానికి అవకాశాలుఅధికంఅయ్యాయి. ఇటీవల జరిగిన త్రైపాక్షికఒప్పందం ఈ అవకాశాలని మరింత అధికం చెయ్యాలి. కలకత్తారేవుప్రాంతంలో మట్టి ఎక్కువ కాకుండా ఉండాలని శతాబ్దం కాలంగా జరుగుతున్న ఆలోచనలకి ఫరక్కా ప్రాజెక్టు స్వరూపాన్ని కలిగించగలదు. ఈ ప్రాజెక్టు కలకత్తా మహానగరం నీటి సరఫరానికూడా మెరుగుపరచగలదు. ఇద్దరు ప్రధానమంత్రులూ అన్నట్లు ఈ సమస్య పరిష్కారం కోసం స్నేహభావం, సహకారం అవసరం అవుతాయి. వీటి వలన ఎవరికీ నష్టం కలుగటానికి వీలు లేదు. డిగోగార్షియాలో బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు సైనిక, నావికసౌకర్యాలని అభివృద్ధి చెయ్యటంపట్ల భారతదేశం, బంగ్లాదేశ్ ప్రధానమంత్రులు ఆందోళన వెల్లడించారు, ఇది ఈ రెండు దేశాల విధానాలకీ అనుగుణంగానే ఉండనవచ్చు. భారతదేశం ఎందరు స్నేహితులని సంపాదించుకొన గలిగితే అంత మంచిది. షేక్ ముజిబుర్ రహమాన్ ఢిల్లీవచ్చి వెళ్లటం వలన భారతదేశం, బంగ్లాదేశ్‌ల మధ్య స్నేహం గట్టిగానే ఉందని ఊహించినా తప్పులేదు. పాకిస్తాన్‌లో అధికారంలో ఉన్నవారుకూడా భారత ఉపఖండం మీద శాంతి నెలకొల్పటానికి చిత్తశుద్ధితో ప్రయత్నించటం మొదలుపెట్టగలరని ఆశించాలి.

ఉద్యోగాల వ్యవహారాల పరిశీలనకు త్వరలో సంఘం

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, మే 17: ఉద్యోగాల విషయాలను పరిశీలించడానికి; వేతనాల స్కేళ్లను సవరించడానికి ప్రభుత్వం త్వరలో ఒక సంఘాన్ని నియమించబోతోందని విద్యాశాఖమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రకటించారు. జూనియర్ కళాశాలల అధ్యాపకుల వేతనాల స్కేళ్ళ గురించి కూడా ఈ సంఘం పరిశీలిస్తుందని ఆయన వెల్లడించారు. ఈలోగా ప్రభుత్వాన్ని సమ్మె పిలుపు ద్వారా బెదరించటం వల్ల లాభం లేదని ఆయన అన్నారు. సమ్మెల వల్ల ప్రజల ప్రయోజనాలు నష్టపోతాయి తప్ప ప్రయోజనాలు దెబ్బ తినగలవని ఆయన హెచ్చరించారు.

మొన్న చిత్తూరులో జిల్లా సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల గిల్డ్ ఆధ్వర్యాన జరిగిన సభలో అందిన వివిధ వినతి పత్రాలకు సమాధానమిస్తూ శ్రీ కృష్ణారావు పై విషయాలను తెలియజేశారు.

బాలబడుల ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దవలసిన బాధ్యత గల వారు స్వార్థ ప్రయోజనాలకోసం పిల్లలలో క్రమ శిక్షణ రాహిత్యాన్ని పరీక్షలలో కాపీకొట్టడం వంటి అక్రమచర్యలను ప్రోత్సహించడం శోచనీయమని ఆయన అన్నారు. డి. ఇ. ఒ. శ్రీ వెంకటరెడ్డి మాట్లాడుతూ భవనాల కోసం అయిదు లక్షల రూపాయల ను కేటాయించాలని మరో 21 మంది ఇన్స్పెక్టర్లను నియమించాలని కోరారు. శ్రీ టి. వి. నాగరాజు, శ్రీ కె. చెంగల్రాయ చెట్టి వినతి పత్రాలు సమర్పించారు.

పత్రికల బాధ్యతలు

"ప్రజాస్వామ్య శ్చేల" నాల్గవ వార్షిక ప్రత్యేక సంచికను విద్యామంత్రి చిత్తూరు టవున్‌హాలులో మొన్న ఆవిష్కరించారు.

సమస్యలపై సరి అయిన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ పత్రికలు మేగజైన్లు మరింత మేలయిన పాత్రను నిర్వహించాలని ఆయన ఉద్బోధించారు. చిన్న పత్రికలకు ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేయదగునో నిర్దిష్టమయిన ప్రతిపాదనలు చేయాలని చిన్న పత్రికల వారిని ఆయన కోరారు. శ్రీయుతులు కె. గుహ, బదాల కృష్ణమూర్తి రావు, అమరనాథరెడ్డి, పంచాక్షరయ్య ప్రసంగించారు.

వీరేశలింగంపంతుల జయంతి

చిత్తూరు జిల్లా ప్రజా సంబంధాల శాఖ చిత్తూరు, శ్రీరామ విలాస సభవారి సంయుక్త ఆధ్వర్యాన చిత్తూరు లో శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి 112 వ జయంతి ఉత్సవాలు జరిగాయి. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మాట్లాడుతూ వీరేశలింగం పంతులు గారి స్మృత్యర్థం ప్రత్యేక తపాలా బిళ్ళను జారీ చేయవలసిన అవసరం గలదని పేర్కొన్నారు.

వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించాలని ఉలా వివాహాలు చేసుకొనే వారి పిల్లలకు ఉపకార వేతనాలు పంజూరు చేయడం (ప్రత్యేక రిజర్వేషన్లు చేయడం వల్ల సాధ్యాలు కల్గించాలని ఆయన అన్నారు.

శ్రీయుతులు రమణారెడ్డి, శ్రీ చంద్రశేఖరయ్య, (డి. పి. ఆర్. ఒ.) కె. కె. సభా ప్రభృతులు మాట్లాడారు.

మంత్రి శ్రీ బాట్టం

హైదరాబాద్, మే 17:సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ బాట్టం ఈ నెల 19 న విమానంలో తిరుపతి వెడతారు. అక్కడ నుంచి చిత్తూరు వెళ్లి మరునాటికి రాజధానికి తిరిగి వస్తారు.

కేరళ పి. సి. సి. అధ్యక్షుని ఢిల్లీయాత్ర: రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై చర్చలు

కొచ్చిన్, మే 17 : రాష్ట్రంలో కొత్తగా నెలకొన్న రాజకీయ పరిస్థితిని గూర్చి అధిష్ఠాన వర్గంలోనూ, ఇతర కేంద్ర నాయకులతోనూ చర్చలు జరపేందుకు కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ నిన్న ఇక్కడనుంచి ఢిల్లీకి బయలుదేరివెళ్లారు.

ఆరుగురు తిరుగుబాటు ముస్లిం లీగ్ ఎం. ఎల్. ఎ. లు మంత్రివర్గానికి మద్దతు ఉపసంహరించడంవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గూర్చి శ్రీ ఆంటోనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. శర్మతో ఇటీవల సమాలోచనలు జరిపారు. ఎర్నాకులం జిల్లా కాంగ్రెసు మహాసభలో పాల్గొనడానికి కాంగ్రెసు అధ్యక్షుడు గత వారంలో ఇక్కడకు వచ్చినప్పుడు ఈ చర్చలు జరిగాయి.

ఢిల్లీలో శ్రీ ఆంటోనీ ప్రధాన మంత్రిని కలుసుకుని, రాష్ట్రంలో తాజా పరిస్థితి వివరిస్తారని తెలుస్తోంది.

ఇది ఇలా ఉండగా తిరుగుబాటు ముస్లిం లీగ్ ఎం. ఎల్. ఎ. లు ఇండియన్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేఠ్ నిన్నయానికి కట్టుబడి ఉండటానికి అంగీకరించడంలో గతవారం రాజకీయ సంక్షోభానికి దారితీయగలదనుకున్న పరిస్థితి నివారణ కాగల సూచన కనిపిస్తున్నది. రెండు వర్గాల మధ్య రాజీ సాధించవచ్చునని శ్రీ సేఠ్ స్వయంగా భావిస్తున్నారు.

శ్రీ సేఠ్ నిన్న కొజికోడ్‌లో జరిపిన చర్చలలో ముస్లింలీగ్ కేరళ భాగంలోని రెండు ప్రత్యేకవర్గాలను సమైక్య పరచగల విస్తృత పైన సూత్రపేటి రూపొందినట్లు కనిపించలేదు.

రాష్ట్ర ముస్లింలీగ్‌లోని రెండువర్గాల మధ్య వివాదం, ఆరుగురుతిరుగుబాటు ఎం. ఎల్. ఎ. లు రాష్ట్ర మంత్రివర్గ మంత్రి తమ మద్దతును ఉపసంహరించడానికి దారి తీసింది.

శ్రీ సేఠ్ గత సోమవారంనాడు కొచ్చిన్‌లో తిరుగుబాటుదారులతో మంతనాలు జరిపిన దరిమిలా నిన్న పార్టీ అధికారవర్గం నాయకులతో చర్చలు జరిపారు. ఉభయ వర్గాలమధ్య రాజీ సాధనకు కృషి కొనసాగించగలమని ఆయన అన్నారు.

అయితే తిరుగుబాటు వర్గంవారు మంత్రి వర్గానికి మద్దతు ఉపసంహరించే నిర్ణయాన్ని రద్దుచేసుకుని, బహిరంగంగా క్షమాపణ చెప్పుకునేవరకు రాజీ ప్రసక్తిలేదని రాష్ట్ర ముస్లిం లీగ్ ఉపాధ్యక్షుడు శ్రీ బి. వి. అబ్దుల్లా కోయా చెప్పారు.

శ్రీ కరుణాకరన్ ప్రకటన

మద్రాసు, మే 17 : శాసనసభలో తాము ప్రతిపక్షంలో కూర్చుంటామన్న నిర్ణయాన్ని సభాపతికిగాని, ప్రభుత్వానికిగాని, ముఖ్యమంత్రికిగాని ముస్లింలీగులోని అసమ్మతి వర్గంవారు తెలియజేయలేదనీ, అందుచేత కేరళలోని మిశ్రమ మంత్రివర్గం రాజీనామా లుచ్చే ప్రశ్న యిప్పుడు ఉదయించదనీ కేరళ హోం మంత్రి శ్రీ కరుణాకరన్ నిన్న ఇక్కడ చెప్పారు. ఆయన మద్రాసు మీదుగా నిన్న ఢిల్లీ వెళ్లారు.

రైల్వేసమ్మె ప్రభావం తమ రాష్ట్రంలో ఆహార పరిస్థితిపై లేదనీ, కేరళలోను, తమిళనాడు, కర్ణాటకలలోను కేంద్ర ఆహార సంస్థకు తగినన్ని నిల్వలున్నాయని, కేరళలో రైళ్ల రాకపోకలు పరిస్థితి మెరుగయిందని ఆయన చెప్పారు.

ఎం. పి.ఎ తో ఆంథోనీ చర్చ

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ.కె. ఆంటోనీ నిన్న ఢిల్లీలో తమ రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులను కలిసికొని, కేరళలోని రాజకీయ పరిస్థితిని వివరించారు.

శ్రీ ఆంటోనీ ప్రధానిని, దేశీయాంగ మంత్రిని కలిసికొంటారు.

భారత ముస్లింలీగ్ అధ్యక్షుని విశ్వాసం

మల్లాపురం: కేరళ ముస్లింలీగులోని విభేదాలు సామరస్యపూర్వకంగా పరిష్కారం కాగలవన్న ఆశాభావాన్ని భారత ముస్లిం లీగు అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేఠ్ వ్యక్తం చేశారు. ఈయన నిన్న కేరళ లీగు అధ్యక్షుడు శ్రీ తంగల్‌తో చర్చలు జరిపిన అనంతరము పత్రికలవారితో మాట్లాడుతూ విభేదాలపై అంగీకారానికి వచ్చేందుకు ఉభయ వర్గాల నాయకుల సమావేశం త్వరలో జరుగగలదని చెప్పారు.

అయితే ఈ సమావేశం జరిగే తేదీ గాని, చోటుగాని ఖరారు కాలేదు గాని ఈ సమావేశం కొచ్చిన్‌లో యీ నెల 25న జరుగవచ్చునని తెలుస్తోంది. భారత ముస్లింలీగు కార్యవర్గములోని ప్రముఖ నాయకులు కూడా ఈ సమావేశానికి హాజరుకావచ్చు.

పార్టీలో సంక్షోభం పరిష్కారం కాగలదనే తమ విశ్వాసమని శ్రీ సేఠ్ అన్నారు.

—:o:—

జాతీయ ప్రభుత్వం: నిజలింగప్ప మద్దతు

బెంగుళూరు, మే 7 : దేశంలో జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ నిజలింగప్ప సమర్థించారు.

ఆయన నిన్న పత్రికలవారితో మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేకపోతున్నదన్నారు. ఆహారం విషయంలో ప్రభుత్వం గందరగోళ పరిస్థితిని సృష్టించిందనీ, ఈ ఒక్క విషయాన్నిబట్టి చూస్తే అధికారంలో కొనసాగేహక్కు వారికి లేదనీ అన్నారు. గోధుమలను ఎగుమతి చేస్తామని మూడేళ్ళక్రితం ప్రభుత్వం ప్రకటన చేసిందనీ కాని ఇంతవరకు ఎప్పుడు నిర్ణీత లక్ష్యాలను చేరుకోలేదనీ, పైగా ఆహారధాన్యాలకోసం ప్రభుత్వం ప్రపంచం అంతా తిరుగుతోందనీ అన్నారు.

—:o:—

త్రిజాకీ యమదర్శనం నాటక ప్రదర్శనం

విజయవాడ, మే 17 : ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడెమీవారు రంగస్థల నటన నిర్వహణ గురించి నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారిలో 45 మందినిఎంపికచేసి "ఫ్రెండ్స్‌ఆర్ట్స్‌థియేటర్ హైదరాబాద్" వారు "త్రిజాకీ యమదర్శనం" అనే నాటకాన్ని యిదివరలో రవీంద్రభారతిలోఅయిదు సార్లు ప్రదర్శించారు. అదే బృందం యిప్పుడు ఈ నాటకాన్ని ఈ నెల 18వ తేదీ రాత్రి 7 గంటలకు తిరిగి పది గంటలకు విజయవాడ నెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ప్రదర్శించబోతోంది. ఈ నాటకాన్ని అబ్బూరి గోపాలకృష్ణ వ్రాశారు. శ్రీ చాట్ల శ్రీరాములు దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత నాటక అకాడెమీ ఈ నాటకాన్ని సమర్పిస్తోంది.

—:o:—

బీహారు డాక్టర్ల కొత్త నోటీసు

పాట్నా, మే 17: బీహారు గవర్నమెంటు డాక్టర్లు 2100 మంది, తమ కొత్తగా సి. ఐ. ఎస్.లతో సమానంగా జీతాలు కావాలన్న దానితో సహా అంగీకరించనప్పుడు నెల రోజులలో తమకు ఉద్యోగాల నుంచి తొలగించాలని కోరుతూ ప్రభుత్వానికి నోటీసుఇచ్చారు. డాక్టర్లు వ్యక్తిగతంగాచేసిన సంతకాలతో వీనిని అధికారులకు అందజేయడం జరిగింది.

రాష్ట్రపతికి కార్మిక నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 17: సెక్కు మంది కార్మికోద్యమ నాయకులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని నేడు దర్శించారు. సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బందికి, ప్రభుత్వానికి నడ్మ వివాదాన్ని పరిష్కరించడానికి తోడ్పడవలసిందిగా కోరారు.

శ్రీయుతులు ఎ. పి. శర్మ, ఎస్. ఎ. డాంగే, ఎస్. కె. కృష్ణన్, మధులిమాయి, ఎస్. ఆర్. కులకర్ణి, శ్రీమతి మణిబెన్‌కలా రాష్ట్రపతిని కలుసుకున్నారు.

ప్రభుత్వ వైఖరికారణం

న్యూఢిల్లీ, మే 16 : ముందు షరతులు లేకుండా సంప్రతింపులు జరుపాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం త్రోసిపుచ్చడం వల్ల సమ్మె నిరవధికంగా సాగిస్తున్నారని రైల్వే సిబ్బంది నాయకులు చెపుతున్నారు. ఈ విషయం ప్రజలు గమనించాలని కోరుతున్నారు. సంప్రదింపులు జరుపడానికి ప్రభుత్వం తమ సుముఖతను వ్యక్తపరచే సూచనలేవీ చేయనందుకు కార్యాచరణ సంఘం విచారం వ్యక్తపరచింది. ప్రధానికి రాష్ట్రపతి సలహాఇవ్వనందుకు హర్షం వ్యక్తపరచారు.

కల్యాణసుందరం విమర్శ

కోయంబత్తూరు, మే 17 : రైల్వేకార్మికులు లొంగిపోవాలని ప్రభుత్వం కోరుతున్నదని, ఇది ఎన్నటికీ జరుగదని, కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశంలోని ప్రయాణీకుల ఇక్కట్లు మరికొంత కాలం కొనసాగడానికి మాత్రమే తోడ్పడుతుందని తమిళనాడు సి. పి. ఐ. కార్యదర్శి శ్రీ ఎం. కల్యాణసుందరం నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైల్వే కార్మికులలో ఘర్షణ పడాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ప్రధాని చేసిన ప్రకటనను ఆయన ప్రస్తావించి పదివేల మందికైగా రైల్వే సిబ్బంది జైళ్లలో ఉన్నారని, కార్మిక వర్గంపై డి. ఐ. ఆర్., 'మీసా' వంటి దారుణ చర్యలు తీసుకుంటున్నారని కార్మికులను భీతావహం చేయడానికి, అణచివేసేందుకు దేశంలోని యావత్తు పోలీసు బలగాన్ని దించారని చెబుతూ ఇదంతా ఏమిటి ? కార్మికులతో ఘర్షణ పడటం కాదా అని శ్రీ కల్యాణ సుందరం అన్నారు.

ఫరక్కా బరాజ్ సమస్యపై భారత్, బంగ్లాదేశ్ అవగాహన

న్యూఢిల్లీ, మే 17: భారత, బంగ్లాదేశ్‌లు సరిహద్దు గుర్తింపు విషయంలో ఒక ఒప్పందంపై సంతకాలు చేసి, ఫరక్కాబరాజ్ సమస్యను పరిష్కరించుకోవడానికి తీసుకోవలసిన చర్యల విషయంలో ఒక అవగాహనకు వచ్చి, "పూర్తిగా ఒక తరం వారికి పరిష్కారం టుస్సాధ్యమై పోయిన" సమస్యల పరిష్కారానికి ప్రధానమైన నిర్ణయాలను నేడు ప్రకటించారు.

ఉభయ దేశాల ప్రయోజనాలకు పొంతన కుదిర్చి, స్నేహ, సహకార భావంతో చిక్కులను తొలగించడానికి ఫరక్కా బరాజ్ సమస్యను అవగాహనతో పరిశీలించాలని భారత, బంగ్లాదేశ్‌లు అంగీకరించాయి.

సరిహద్దు గుర్తింపు ఒప్పందం వివరాలు వెల్లడి కాలేదు. అయితే ఈ ఒప్పందం 120 కి పైగా ఉన్న బంగ్లాదేశ్ పరిధిలోని భారత భూభాగాలను, 70 కి పైగా ఉన్న భారత పరిధిలోని బంగ్లాదేశ్ భూభాగాలకు సుమారు 160 కిలో మీటర్ల మేర ఇంకా గుర్తించవలసి ఉన్న సరిహద్దుకు సంబంధించి కుదిరిందని భావించబడుతోంది. రెండు దేశాల మధ్య సముద్ర సరిహద్దుల ప్రస్తావన కూడా ఈ ఒప్పందంలో ఉన్న సూచనలు కనిపిస్తున్నాయి.

సమష్టి ప్రకటన పైన, సరిహద్దు గుర్తింపు ఒప్పందం పైన ఉభయ దేశాల ప్రధానమంత్రులు సంతకాలు చేస్తున్నప్పుడు కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సభ్యులు శ్రీయుతులు స్వరణ్ సింగ్, జగ్జీవన్‌రామ్, వై. బి. చవాన్, ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ అక్కడే వున్నారు.

—:o:—

బెల్గామ్, మే 17 : 8 కిలోగ్రాముల బరువు రు. 10 వేల కిమ్మతుచేసే వెండిని బక్రగ్రామం సమీపంలోని కారునుంచి పోలీసులు పట్టుకున్నారు. కారు యజమాని డ్రయివరును కారులోనివారిని కస్టడీలో తీసుకున్నారు.

నీరునిలవవుండేప్రాంతాలలో ధాన్యం అధికోత్పత్తికి పథకం

ఏలూరు, మే 17 : పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మొన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో నీరు నిలవ ఉండే ప్రదేశాలలో 75 లక్షల రూపాయల ఖర్చుతో ధాన్యం ఉత్పత్తి అభివృద్ధి పథకాన్ని పార్క్ పౌండేషన్ చేపట్టిందని తెలియజేశారు.

1.25 లక్షల ఎకరాల మేరకు గల కొల్లేటి ప్రాంతాన్ని ఈ పథకం క్రింద చేర్చవలసిందిగా తాను ముఖ్యమంత్రికి సూచించానని, ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా ఇందుకు అంగీకరించారని ఆయన చెప్పారు.

పూసా పరిశోధనా సంస్థలోని జల సాంకేతిక శాస్త్రవేత్త శ్రీ సి. దక్షిణామూర్తి, ఈ పథకం అమలు అధికారిగా ఉంటారని, జపానులో యిలాంటి పథకాన్ని విజయవంతంగా అమలు జరిపారని ఆయన అన్నారు.

రైతులకు మరింతగా ఎరువులను సరఫరా చేయాలని, భీమడోలు వద్ద పశువుల కొట్టాణా కేంద్రాన్ని నెలకొల్పాలని తలపెట్టినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం గనుక డిస్టిలరీని పెట్టకపోయినట్లయితే భీమడోలు వద్ద ఒక డిస్టిలరీని పెట్టగలమని కూడా ఆయన అన్నారు. (స్వ.వి.)

—:o:—

మంత్రి శ్రీ రఘురామయ్య విదేశ పర్యటన

హైదరాబాదు, మే 17 : కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య జూన్ మధ్య వారం నుంచి పదిహేను రోజుల పాటు భారత్ నుంచి అర్జెంటీనాకు వెళ్లే పార్లమెంటరీ రాయబార బృందానికి అధ్యక్షుడు వహిస్తారు. ఆయన నిన్న రాత్రి ఏలూరు నుంచి హైదరాబాదు వచ్చారు. నేడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకున్నారు. మంత్రులు శ్రీ భాట్టం, శ్రీ రాజారాం ప్రభృతులు నేడు వారిని కలుసుకున్నవారిలో వున్నారు. రేపు ఉదయం ఆయన బొంబాయి వెడతారు. 21న ఢిల్లీకి తిరుగుకుంటారు.

—:o:—

ముఖ్యమంత్రి

హైదరాబాదు, మే 17: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈనెల 19 న మహబూబునగర్ జిల్లా నగర్ కర్నూల్ వెడతారు. రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు.

359 సంవత్సరాల జైలు శిక్ష!

లబిన్, చెన్నాస్, మే 17 : 1972 నవంబర్ 2వ తేదీన స్థానిక సూపర్ మార్కెట్‌పై సాయుధంగా దాడిచేసి దోపిడి చేసితేందుకు జైలులోవున్న ఆర్థర్ కి ఫిలిప్స్ అనే 21 సంవత్సరాల యువకునికి నిన్న 359 సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది. ఆ దోపిడి జరిగినప్పుడు ఒక పోలీసు తీవ్రంగా గాయపడడం జరిగింది.

బడెస్సాలో ఇలాంటి నేరం చేసినందుకు అతనికి 99 సంవత్సరాల శిక్ష విధించబడింది. ఇప్పుడు 104వ జిల్లాజడ్జి విధించిన ఈ 359 సంవత్సరాల శిక్ష దానితోబాటుగా అమలుజరిగేది కాదు.

99 సంవత్సరాల శిక్ష విధించబడినప్పుడు గొల్లున నవ్విన ఫిలిప్స్ కొత్త శిక్ష విధించబడినప్పుడు ఎలాటి ఆవేశం వ్యక్తంచేయలేదు.

—:o:—

స్వీడన్ సంస్థల సహాయంతో భారత్‌లో 3నౌకానిర్మాణకేంద్రాలు

స్టాక్‌హోం, మే 17: బొంబాయి, కలకత్తా, మద్రాస్‌లలో రెండు స్వీడిష్ సంస్థలు సహాయంతో మూడు నౌకా నిర్మాణ కేంద్రాలు నెలకొల్పే అవకాశాన్ని భారత్, స్వీడన్ పరిశీలిస్తున్నట్లు యిక్కడ పత్రికల్లో వార్తలు వచ్చాయి.

స్వీడిష్ ఎ—14, సీసర్వెంట్ బలాంధార్గా ముందు లైసెన్స్ పొంది ఉత్పత్తి చేసే ఆ కాలాన్ని భారత్ పరిశీలిస్తున్నదని, బ్రిటన్, సోవియెట్ యూనియన్ ఈ విషయంలో పోటీపడుతున్నాయని ఆ పత్రికలు తెలిపాయి.

—:o:—

ప్రధాన రేవుగా న్యూమంగుళూరు

న్యూఢిల్లీ, మే17: మంగుళూరు పోర్టు ప్రాజెక్టు అని ఇప్పటివరకు పిలువబడుతున్నది ప్రధాన రేవుగా (మేజర్ పోర్ట్) ప్రకటించబడింది. అది ఇకనుంచీ న్యూమంగుళూరుగా వ్యవహరించబడుతుంది. దేశం మొత్తం మీద ఇది 9 వ మేజర్ పోర్టు. కర్ణాటక రాష్ట్రంలో మొట్టమొదటిదన్ని అవుతుంది.

భారత పశ్చిమ కోస్తాలోని యీ న్యూమంగుళూరు మేజరు పోర్టుకు మీదు బెర్తులు వస్తాయి.

—:o:—

శ్రీ శివ బాలయోగి

విజయవాడ, మే 17 : శ్రీశైలంలో ఇటీవల దుర్దయగాన్ని జయప్రదంగా నిర్వహించిన శ్రీశివబాలయోగి మహారాజు 17 శుక్రవారం నాడు కనకదుర్గాలయం ప్రక్కన గల సత్రంలో భక్తులకు దర్శన మిస్తారు.

—:o:—

పటమట లయన్స్ క్లబ్

విజయవాడ, మే 17 : పటమట లయన్సు క్లబ్ కొత్త కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీ కె. సత్యనారాయణ, ఎస్. టి. ఆర్. గుప్తా, శ్రీ డి. నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ జి. ఎస్. శ్రీధర్, కోశాధికారి శ్రీ బి. అరుణకుమార్.

"సీత ఘనత"

పదహారేండ్ల ప్రాయం. భవిష్యత్తుపై గూర్చి బంగారుకలలు కంటుంది. తన జీవితం గూర్చి, తన విరహాన్ని గూర్చి ఏదేదో వూహించుకుంటుంది. తనతోబాటు తన అక్కయ్య, అమ్మ సుఖసంతోషాలను అనుభవించాలని ఆశలు పెంచుకుంటుంది.

"తానొకటి తలచిన .... దైవం వేరొకటి తలచును" అంటారే అదే జరిగింది, యీ అమ్మాయి విషయం. అనుకున్నట్టు ఆవలేదని ఆత్మహత్య చేసుకుందా? గుండెపగిలి చచ్చిందా? లేదే. మరేం చేసింది?

దృఢవిశ్వాసంతో, ఆత్మస్థైర్యంతో పరిస్థితులను ఎదుర్కొనింది. తనను నాశనం చెయ్యదలచిన వ్యక్తిలో పరివర్తనతీసుకొచ్చింది. సహనంతో, శీలసంపదతో, విజాయితీతో దుర్మార్గుని ఆవినీతిని, అక్రమాన్ని తూర్పారబట్టిన ధీమంతురాలయింది. ఇట్టి గుణాతిశయాలను గొప్ప పాతకు కథకుడు విశ్వనాథ్ "సీత" పేరుపెట్టారు. ఈ పాత్రను లోజారమణిచేత ఆద్వితీయంగా చేయించిన దర్శకుడు విశ్వనాథ్‌ను ఆంధ్రప్రజ అభినందించక మానదు. సావిరి ఎంటర్‌ప్రైజెస్ నిర్మించిన "ఓ సీతకథ" లోజారు బంగారు భవిష్యత్తుకు దారి చూపిన ఎలి

దినఫలం

18-5 1974 శనివారం

శక సం. 1896 వైశాఖ మాసం 28

★ మేషం : ఉద్యోగంలోకార్యభారంపెరుగుతుంది. సాహసంతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

★ వృషభం : నూతన వ్యవహారాలు తెలుసుకొంటారు. మిత్రుల సహాయం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మిథునం : అన్ని వ్యవహారాల్లోనుగౌరవం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. బంధు మిత్రులను కలుసుకొంటారు.

★ కర్కాటకం : వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

★ సింహం : లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. అనవసరమైన వ్యయం చేస్తారు.

★ కన్య : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

★ తుల : మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

★ వృశ్చికం : మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

★ ధనుస్సు: ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఏ వ్యవహారంలోను మొగమాటాలు తగవు.

★ మకరం : వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

★ కుంభం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

★ మీనం : వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

— మహేష్.

పంచాయతీల వనరులను పెంచేపథకాలకుప్రోత్సాహం

ఏలూరు, మే 17: ఇక్కడకుసమీపంలోని దెందులూరు వద్ద పంచాయితీ ఉత్పత్తి పథకం ఇంద్రవనానికి" ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ప్రారంభోత్సవం చేశారు. పంచాయితీల వనరులను పెంపొందింపజేసే యిలాంటి పథకాలను ప్రోత్సహించవలసి వున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వ గ్రాంట్లన్నిటినీ ఆధారపడ వద్దనీ, నిధుల విషయంలో స్వావలంబన సాధించాలని పంచాయితీ రాజ్ సంస్థలకు ఉద్బోధించారు. ఈ జిల్లా నాలు లాభదాయకమయిన పథకాలను చేబడుతున్నందుకు ఆయన ప్రశంసించి మిగతా జిల్లాల వారు కూడా యిలాంటి పథకాలను చేబట్టాలని ఆయన సలహా యిచ్చారు. పంచాయితీరాజ్య సంస్థల స్థితిని మెరుగు పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పెదపాడు, దెందులూరు పథకాల వల్ల లభించిన డివిడెండ్లను ఆయన పంపిణీ చ

రాష్ట్రపతి సలహా ప్రకారం రైల్వే సిబ్బంది కోర్కెల పరిష్కారానికి కృషి : ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 17: రాష్ట్రపతి సలహాపాటించి రైల్వే పనివారి కోర్కెల పరిష్కారానికి సంప్రతింపులు తిరిగి ప్రారంభించవలసిందిగా ప్రభుత్వానికి చెక్కు మంది ప్రతిపక్ష నాయకులు, కేంద్ర ట్రేడ్‌యూనియన్ సంఘాల వారు విజ్ఞప్తి చేశారు. కార్యాచరణ సంఘం వారు యీ మేరకు విజ్ఞప్తి చేసివున్నారు.

రైల్వే పనివారి జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణ సంఘంలో సమావేశానంతరం తొమ్మిది మంది ప్రతిపక్షాల నాయకులు నేడు ప్రధానితో ఇంటర్వ్యూ కోరారు. సమ్మె పరిస్థితి పై వారు తమ అభిప్రాయం వివరిస్తారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు ఎస్. ఎస్. మిశ్రా (సం .కాం) భూపేష్‌గుప్తా (కం) పసుల్‌ముఖర్జీ (కం. మా) ప్రదీప్‌చౌదురి (ఆర్. ఎస్. పి.) సమర్‌గుహ, మధుదండావతే (సోషలిస్టు పార్టీ) ఎల్. కె. అద్వానీ, దత్తోపంత్‌ఠేంగ్డి (జ. సం.) రాబిరాయ్ ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

భారత రైల్వే పనివారి జాతీయ సమన్వయ కోరిన కోర్కెల అమలు పరచవలసిందిగా కార్యదర్శి శ్రీ కె. పాచ్. కులకర్ణి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పని నిబంధనలు, రోజువారీ పనివారి కూలి రేటు పెంపుదలపై మియాభాయ్ ట్రిబ్యునల్ అవార్డు అమలును ప్రభుత్వం అంగీకరించి ఉందన్నారు. ప్రయాణికుల, గూడ్సు బండ్ల రాకపోకలను నెంపు చేయవలసిందిగా రైల్వే బోర్డును కోరారు.

మే21న అణచివేత విధానాల వ్యతిరేక దినం

న్యూఢిల్లీ, మే 17 : రైల్వే సిబ్బంది సమ్మె పరిస్థితిని ఆరు కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాల నాయకులు చర్చించారు. మే 21న అణచివేత వ్యతిరేక దినం జరుపవలసిందిగా అనుబంధ సంస్థలను, ట్రేడ్ యూనియన్‌లను కోరారు. పెద్దనగరాలలోను ముఖ్య కేంద్రాలలోను ప్రజాప్రదర్శనలు జరుపాలని కోరారు.

ప్రభుత్వంవారి అణచివేత కార్యక్రమాన్ని అరికట్టడానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలన్నారు. సంప్రతింపుల ద్వారా పరిష్కారం కావాలని కోరారు.

ట్రేడ్ యూనియన్ సంఘాల నాయకుల సమావేశంలో మే 15న ప్రదర్శించిన సమైకృతకు శ్రామిక వర్గాన్ని అభినందించారు.

ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా కూడా 15న సార్వత్రిక సమ్మె విజయవంతమైందని తీర్మానంలో పేర్కొన్నారు. ఇలా జరుగడం దేశచరిత్రలో ప్రథమ పర్యాయమన్నారు.

ఎలాంటి ముందు షరతులేకుండా సంప్రతింపులు ప్రారంభం కావాలన్న కార్యవర్గం నైరిని బలపరచారు. ఎలాంటి షరతులు లేకుండా సంప్రదింపులు ప్రారంభించవలసిందిగా ప్రభుత్వానికి సమావేశం వారు విజ్ఞప్తి చేశారు.

కాలనీలలో పనివారిపై సాగిస్తున్న అణచివేత పద్ధతిని గర్హించారు. మూకుమ్మడిగా అరెస్టులు చేయడం, బలవంతంగా బెదరించి పని చేయించడం, రేషనులు లేకుండా చేయడం వంటి చర్యలను గర్హించారు.

అధికార ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, మే 17: గత 24 గంటలలోను రైల్వేలోని వివిధ జోనులలో సమ్మె చేస్తున్న పది వేలమంది పని వారు విధి నిర్వహణకు హాజరయారని రైల్వే శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

వివిధ ప్రాంతాలలో మొత్తం మీద పరిస్థితి మెరుగయిందన్నారు.

ఎక్కువ ధరకు అమ్మిన నేరానికి జరిమానా

గుడివాడ, మే 17 : అమోనియం సల్ఫేట్ 28—28—0ను రు 73—76 లకు కాక రు 100—20 లకు అమ్మినందుకు ఎరువుల వ్యాపారి లాగిసెట్టి జవవేశ్వరరావుకు ఘట్టు కాన మేజిస్ట్రేట్ శ్రీ గంగరాజు వేయి రూపాయల జరిమానా విధించారు.

గుడివాడ ఆర్. డి. ఒ శ్రీ అబ్బన్న పోలీసు రోడ్డాటులో 1973 ఆగస్టులో ఈ దురాణంపై దాడి జరిపారు. కేసు దాఖలు చేశారు. (స్వ.వి)

———:o:———

ఫిష్‌ప్లేటుల తొలగింపు

హైదరాబాదు, మే 17 : విజయవాడ నార్త్ క్యాబిన్, కాసుపర్తిపాడు క్యాబిన్‌ల మధ్య నాలుగు ఫిష్‌ప్లేటులు, కొన్ని బోల్టులు, నట్‌లు తీసివేసినట్టు విన్న ఉదరుం మీద దక్షిణ మధ్యరైల్వే అధికార ప్రకటన ఈ విషయం తెలియు జేస్తున్నది.

———:o:———

బహుళార్థ సహకార పరపతి సంఘాలు

గుంటూరు, మే 17 : 15—20 గ్రామాలకు కలసి బహుళార్థ సాధకసహకార పరపతి సంఘాలు ఏర్పాటు చేయవలసినవని సహకార కేంద్ర మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వివరించారు. రైతులకు సులభంగా పరపతి సమకూరడానికి అని బ్యాంకులతో కలసి పని చేయాలని ఆయనఅన్నారు.

గుంటూరుజిల్లా సహకార కేంద్రబ్యాంకు మొదటి అంతస్తు భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. 11టాక్సీలను టాక్సీ డ్రయివరులకు అందజేశారు. బ్యాంకులు యిందు నిమిత్తము డబ్బు పెట్టుబడి పెట్టాయి.

ఇరిగేషన్ అవసరాల నిమిత్తముబుణాలు యివ్వవలసినదిగా బ్యాంకులకు జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య విజ్ఞప్తి చేశారు.బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వి. సత్యనారాయణ స్వాగతం పలికారు. శ్రీ ఎం. సుదర్శనం అధ్యక్షత వహించారు. (స్వ.వి.)

భారత్, బంగ్లా సరిహద్దులో లంకల సమస్య పరిష్కారం

న్యూఢిల్లీ, మే 17 : గంగానదీ లాలజ సంపిణినంటి సున్నితమైన సమస్య పరిష్కారానికి గైకొనదగు చర్యలపై ఢిల్లీ చర్చలలో లవగాహన కుదిరినప్పటికీ, ఈయేడాదిలోగా పరిష్కారానికి కృషి జరుగుతుందని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్‌రెహమాన్ చెప్పారు.

ఈ ఏడాదిముగిసేలోగానే ఫరాక్కాబ్యారేజికి ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈ లోగానే గంగా నదీజలాల పంపిణీ వివాదాన్ని పరిష్కరించుకొనాలని భారత్, బంగ్లా ప్రధానులు తమ చర్చలలో అంగీకరించారు.

గంగానదిలో నేనలో నీరు తగ్గినప్పుడు కలకత్తా రేవులో అవసరాలకు, బంగ్లాదేశ్‌లో అవసరాలకు సరిపడిన నీరు లభించదు. అందుచేత ఈ విషయంలో ఉభయులు సర్దుబాటు చేసుకొనాలని అంగీకరించారు.

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య గల సరిహద్దులను గుర్తింపు చేయడం గురించి, లంకల గురించి ఇద్దరు ప్రధానులు చర్చించారు. బంగ్లాదేశ్‌లో భారతీయ లంకలు 30 చదరపు మైళ్ల ప్రాంతంలో 13 వేల జనాభాతో వున్నవి. భారత్‌లో బంగ్లాదేశ్ లంకలు 19 చ. మైళ్ల ప్రాంతంలో 11 వేల జనాభాతో వున్నవి. ఈ లంకలకు బదులు వీటిలోని జనాభాను పరస్పరం మార్చుకోవాలని ఉభయ పక్షాల వారు అంగీకరించారు.

———:o:———

ఢిల్లీ చర్చలు ఫలప్రదం : ముజీబ్ ప్రకటన

ఢాకా, మే 17 : బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్‌రెహమాన్ భారత్ సర్వతోముఖంగా నిన్న ఇక్కడకు తెలిపివచ్చారు.

ఢిల్లీలో తాను జరిపిన సంభాషణలు పూర్తి సంతృప్తికరంగా ఉన్నవని ఆయన చెప్పారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో తాను ఫలప్రదమయిన చర్చలు జరిపామని ముజీబ్ పేర్కొన్నారు.

భారత్, అంతర్జాతీయ సమస్యలపై భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సరీభావం కలదన్నారు.

జూన్‌లో వి. వి. గిరి పర్యటన

భారత రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి జూన్‌లో బంగ్లాదేశ్ పర్యటిస్తారని ముజిబ్ చెప్పారు. శ్రీమతి ఇందిరాగాంధిని కూడా తాము ఆహ్వానించామన్నారు.

———:o:———

సాహితీవల్లభ్యం ఆవిష్కరణ

ఏలూరు, మే17 : ఉణుకుల్లో సరేంద్రనాథ సాహిత్యసంఘపు ఆధ్యర్యాన శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు ప్రచురించిన సాహితీ వల్లభ్యం గ్రంథాన్ని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆవిష్కరించారు. శ్రీ దివాకర్ల వెంకటావధాని అధ్యక్షత వహించారు. శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు స్వాగతం చెప్పారు. డాక్టరు దోణప్ప మాట్లాడారు. శ్రీ ఏలూరిపాటి అనంతరామయ్య వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

భీమవరం స్టేషను నిర్మానుష్యం

భీమవరం, మే 17: భీమవరం జంక్షన్, భీమవరం టౌన్ స్టేషనులు రైల్వే పనివారి సమ్మెకారణంగా నిర్మానుష్యంగా ఉన్నాయి. పోలీసు గస్తీ ఏర్పాటు చేశారు. రైల్వే సిబ్బంది 17 మందిని అరెస్టు చేశారు. గుడివాడకు పాసింజరుబండి బయలుదేరివెళ్లింది. ప్రయాణికులులేని తెలుస్తున్నది. భీమవరం జక్షన్‌లో 20 శాతం పనివారు టెక్నీషియనులు సమ్మెలో ఉన్నట్లు చెపుతున్నారు. పరిస్థితి ప్రశాంతంగా ఉంది. (స్వ.వి.)

వేదశాస్త్ర పరిషత్ వార్షికోత్సవం

భీమవరం, మే17 : ఉభయ గోదావరి మండల వేదశాస్త్ర ప్రవర్తక పరిషత్ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది. శ్రీ నోరి నరసింహశాస్త్రి అధ్యక్షతన సభజరిగింది.

శ్రీ పోడూరి భోగయ్య స్వాగతం పలికారు.

శ్రీయుతులు భూరిపాక అర్క సోమయాజులు, వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, టి. జగన్నాథరావు ప్రసంగించారు. శ్రీ చెరుపు పురుషోత్తమశర్మ వందన సమర్పణ చేశారు.(స్వ.వి.)

———:o:———

సోంపేటలో నేత్రచికిత్స

సోంపేట, మే 17: సోంపేట, శ్రీచ్ఛాపురం లయన్స్‌క్లబ్‌వారు ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీమతి రమణమూర్తి సోంపేటలో ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రి సర్జన్ డాక్టర్ ఎం. వి. రమణమూర్తి శస్త్ర చికిత్సలు పరీక్షలు నిర్వహించారు.

చిన్నకారు ప్రమాదంలో ముగ్గురి మృతి

గుంటూరు, మే 17 : ఇక్కడ బస్సు స్టాండు సమీపంలో రోడ్డుప్రక్క కాలిబాట పైకి చిన్నకారు వెళ్లిన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. ఒక స్త్రీకి గాయాలయినాయి. తెల్లవారుజామున మూడు గంటలకు లూనా ప్రమాదం జరిగింది. నల్లరంగు చిన్నకారు విజయవాడ వైపునుంచి వస్తున్నదని, బస్సుస్టాండు దాటగానే రోడ్డు తూర్పు ప్రక్క కాలిబాట ఎక్కిందని తెలుస్తున్నది.

సమాచారం చేరగానే పోలీసులు అక్కడికి వెళ్లారు. కారు ఆచూకీ తీయడానికి పరిసర ప్రాంతాలకు వర్తమానాలు పంపారు.

మృతులు పెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు, డి. ఎస్. పి. శ్రీ టి. ఎస్. శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి)

———:o:———

రిజిస్ట్రారు, ఎం. వోల పునరుద్ధరణ

విజయవాడ, మే 17: రైల్వే సమ్మె సందర్భంగా కార్డులు, ఇన్‌లాండ్ కవరులు, పోస్టలు కవరులు కాక మిగిలిన వాటిని పంపడాన్ని నిషేధించారు. ఆ నిషేధంను వెన్వెంటనే ఎత్తి వేస్తున్నట్లు ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ ప్రకటించారు.

మహారాష్ట్ర, కేరళ, ఈశాన్య సర్కిల్స్ మినహా అన్ని చోట్లకు రిజిస్టరు పార్శిళ్లు ఇన్సూర్డు వి. పి. పి. మినహా రిజిస్టరు పాకెట్లు పంపవచ్చు. మని ఆర్డరులు, రిజిస్టరు ఉత్తరాలు ఇన్సూర్డు వి.పి.పి. మినహా కూడా పంపవచ్చు.

నమ్మదారువిపై దౌర్జన్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 17 : ఇక్కడి రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయంలోనిగుమస్తా శ్రీ జె. రామకృష్ణమూర్తిని ఈ నెల 14వ తేదీన విడేయులైన నలుగురు ఉద్యోగులు కొట్టి బలవంతంగా ఆఫీసుకుతీసుకు పోయారని జాతీయ సమన్వయ సంఘం ప్రతినిధి ఒకరు మున్న ఇక్కడ చెప్పారు.

శ్రీ రాధాకృష్ణమూర్తి మినిస్టీరియల్ సిబ్బంది సంఘం కార్యదర్శి. ఈయన గాయపడగా ఆసుపత్రిలో చేర్చారు. ఈ గుమాస్తా మొన్న తిరిగి సమ్మెలో చేరారు.

నటుడు కె. వెంకటేశ్వరరావు పర్దంత

విజయవాడ, మే 17 : శ్రీ కె. వెంకటేశ్వరరావు ప్రథమ వర్ధంతి రా. సు. స. సమాజ్య కార్యాలయంలో శ్రీ పి. ఎస్. రెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు ఎం. వాసుదేవమూర్తి, హెచ్. ఆర్. కె. మూర్తి, మధుబాబు, దేవి నరసింహారావులు మాట్లాడారు. రా. సు. స. సమ్యాజ్య తరపున శ్రీ వెంకటేశ్వరరావు కుటుంబంకు అయిదువేల రూపాయిలు ఇవ్వ నిశ్చయించారని ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ భగవాన్‌పెట్టి రాధాకృష్ణ చెప్పారు. కార్యదర్శి శ్రీ డి. శేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

ధరల అదుపు, ఉత్పత్తి పెంపు మనతక్షణసమస్యలు : ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మే 17: దేశ ఆర్థిక వ్యవస్థకు కొంతవరకు స్థిరత్వం ఏర్పడేట్టు చేయడానికై ధరలను అదుపు చేయడం, ఉత్పత్తిని పెంపొందించడం నేడు దేశం ముందుగల ప్రధానమైన, తక్షణ సమస్య అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందుల వల్లనే రాజకీయ ఉద్యమాలు, ఆందోళనలు తలఎత్తుతాయని, ఆందోళన చేయగోరే ప్రజలు ఎప్పుడూ వుంటారని, అయితే పరిస్థితి క్లిష్టంగా లేకపోతే వారికి మద్దతు లభించదని శ్రీమతి గాంధి మొన్న బంగ్లాదేశ్ పత్రికేయులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ప్రయివేటు రంగంలో గాని, ప్రభుత్వ రంగంలో గాని పరిశ్రమల నిర్వహణ సామర్థ్యం, ఉత్పత్తి శక్తిని పెంపొందించవలసి వున్నదని ప్రధాని అన్నారు.

ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి వల్ల, ప్రయివేటు పారిశ్రామికవేత్తలు లాభం పొందినా, వారు ప్రణాళికలను నివర్తించిన పక్షం, ఆమె విచారం వ్యక్తపరచారు.

ప్రయివేటు రంగం పరిశ్రమలు ఉత్పత్తిముగా నిర్వహించబడతాయన్నది వాస్తవం కాదని శ్రీమతి గాంధి పేర్కొంటూ, ఉదాహరణకు జవుళి మిల్లులు పూర్తిగా ప్రయివేటు రంగంలో కలవని, కాని వాటిలో కొన్ని సక్రమంగా పని చేయడం లేదనిఅన్నారు.

సోషలిజం సాధన సందర్భంలో స్వప్రయోజనకర చర్యలు ప్రమాదం ఏదైనా కలదా అని ప్రశ్నించగా, భారత్‌లో అయినా, మరి ఎక్కడైనా ఆ ప్రమాదం ఎప్పుడూ వుంటుందని ప్రధాని అన్నారు.

చైనాతో చెలిమి

న్యూఢిల్లీ, మే 17 : చైనాతో స్నేహ సంబంధాలు కావాలన్న వాంచను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పునరుద్ఘాటించారు. అయితే ప్రస్తుతం గల పరిస్థితి సమసరించి మనం అప్రమత్తంగా ఉండాలన్నారు.

బంగ్లాదేశ్ జర్నలిస్టులు యిద్దరు అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానాలుచెప్పారు.

చైనాతో చెలిమికి భారత్ఎప్పుడూ ప్రయత్నించినదనే ఆమె చెప్పారు. ఆసియారాజ్యాలు కలసికట్టుగా ఉండవలసిన సమయం వచ్చిందన్నారు.

గన్నవరంలో ఆర్. టి. సి. బస్సుస్టాండ్ పరిస్థితి

గన్నవరం, మే17: ఇక్కడగల ఆర్. టి.సి. బస్‌స్టాండులో ప్రయాణికులకు సరిలయిన సౌకర్యాలు లేక నానా అవస్థలకు గురి అవుతున్నారు. విజయవాడ — ఏలూరు బస్‌లు దొరకాలంటే చాలాకష్టంగా ఉంది. ఎప్పుడు చూచినా విజయవాడ వెళ్లేవారు 50మంది ప్రయాణికులు ఉంటున్నారు. స్త్రీలు, వృద్ధులు టిక్కెట్లకోసం రద్దీ తట్టుకోలేక గంటలతరబడి వేచి ఉండాల్సివస్తోంది. పూర్వం ఇక్కడ ఇద్దరు కంట్రోలర్లు ఉండేవారు కాని నేడు ఒకరు మాత్రం ఉన్నారు. ప్రయాణికుల పట్టిడికి తట్టుకోలేక కంకిపాడు గన్నవరం బస్‌ను విజయవాడకు మళ్లించిన సంఘటనలు ఉన్నాయి. దానివలన కంకిపాడు ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోంది. ప్రయాణికులకుపెద్దకై లయన్స్ క్లబ్‌వారిచే ఏనాడో వేయబడిన పునాదిరాయి అలానే ఉన్నది. ప్రయాణికులు కూర్చొనుటకు సరియైన ఏర్పాట్లు, మంచినీటి ఏర్పాట్లు ప్లాట్‌ఫారమ్‌లు, రెండవ కంట్రోలర్ నియామకం, ముఖ్యంగా కవుంటర్‌లో టికెటాట్లుఅమ్మేవద్దతి ఆర్. టి. సి. అధికార్లు నిర్ధరించాలని ప్రయాణికులు భావిస్తున్నారు. గన్నవరం—కంకిపాడు పటేల్ సర్వీస్‌వల్ల ప్రయాణికులకు కొంత ప్రయోజనం కలుగుతోంది. ఆదేమాదిరి విజయవాడ— గన్నవరంకు పటేల్ సర్వీసును వెంటనే ఏర్పరచాలని కోరుతున్నారు. స్వ.వి.

———:o:———

నుధురై, మే 17 : రైల్వే సమ్మె సందర్భంలో అరెస్ట్ చేసిన 44 మంది రైల్వే పనివారిని స్థానిక మేజిస్ట్రేట్ విడుదల చేశారు. వారు నష్టంలనుంచి కదలరాదని, రోజూ దగ్గరలోని పోలీస్ స్టేషనుకు రిపోర్టు చేయాలని ఉత్తర్వు చేశారు.

అల్యూమినం కంట్రోల్ ధర పెంపుదల

న్యూఢిల్లీ, మే 17: అల్యూమినం కంట్రోలుధరను టన్నుకు రు. 1000 లు పెంచడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర మంత్రివర్గం ఆర్థిక వ్యవహారాల సంఘం నేడు విషయాన్ని చర్చించింది.

అల్యూమినం కంట్రోలు ధరలు గ్రేడులను బట్టి టన్నుకు రు. 3991—రు. 3970గా వుంది. ముడిపదార్థాల ధరలు పెరిగినందున ఈ రేట్లను ఇప్పుడు పెంచుతున్నారు.

పారిశ్రామిక సరుకుల ఖర్చులు—ధరల సంస్థవారు అల్యూమినం ఉత్పత్తి వ్యయాన్ని పరిశీలించి చేసిన సిఫార్సుల దృష్ట్యా నేటి నిర్ణయం జరిగింది.

అల్యూమినం కంట్రోలు ఉత్తర్వుకింద 1971 మే 24 నుంచి అమలులోకి వచ్చే విధంగా అల్యూమినంకు దానికి సంబంధించిన కొన్ని వస్తువులకు ఒకే రేటును నిర్ణయిస్తూ గతంలో ఉత్తర్వులు జారీ అయినాయి. అప్పటినుంచి రేట్లలో మార్పు జరగలేదు. అల్యూమినం మీద ఎక్సయిజు సుంకం కిమ్మతునుబట్టి 40 శాతంగా నిర్ణయించినందున ఇప్పుడు అల్యూమినం ధర పెరిగినా, ఎక్సయిజు సుంకం కింద వచ్చేరాబడి పెరగగలదని అంచనా వేస్తున్నారు. అల్యూమినం ధరలు పెరుగుదల మీద అధికారప్రకటన త్వరలో రాగలదని భావిస్తున్నారు.

బందరులో సమ్మె స్థితి

బందరు, మే 17: బందరులో మొన్న సమ్మెకు 11 మంది లోకోషెడ్, ఆటుగురు విద్యుత్ పనివారు మాత్రం హాజరయారు. ట్రాఫిక్ సిబ్బంది 16 మంది, 11 మంది గార్డులుకూడా హాజరయారని తెలుస్తున్నది. బందరు నుంచి ఉదయం 4.45 గంటలకు గుంటూరు బండి బయలుదేరి వెళ్ళింది.

చిలకలపూడి, పెడన, కవుతరం, వడ్లమన్నాడులలో వైల్వేపనివారు విధి నిర్వహణకు హాజరయినారని తెలుస్తున్నది.

ప్రతిజిల్లాకు ఒక ప్రభుత్వరంగ పరిశ్రమ: నరసప్ప ప్రకటన

తిరుపతి, మే17: రాయలసీమ అభివృద్ధి ప్రణాళికా సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. బి. నరసప్ప ఈ నెల 14 ఉదయం యిక్కడ లఘు పరిశ్రమల అభివృద్ధి విస్తృత ప్రచారోద్యమానికి ప్రారంభోత్సవం చేశారు.

"ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ రంగం పరిశ్రమ వుండాలనేది నా నినాదం. ఈ లక్ష్య సాధనకు నేను శాయశక్తులా కృషి చేస్తున్నాను" అని ఆయన ప్రకటించారు.

రాయలసీమ అంతటా మిడి పదార్థాల అన్వేషణ కోసం విమానాల ద్వారా సర్వే జరిపించడానికి తీవ్రంగా కృషి జరుగుతోందని ఆయన అన్నారు. రాయలసీమలో పుష్కలంగా గల మిడి పదార్థాలను సత్వర పారిశ్రామికీకరణ ద్వారా సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన చెప్పారు.

శ్రీ రామమూర్తి మాట్లాడుతూ అవుత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సహాయపడడానికి పరిశ్రమల శాఖ పూర్తి సన్నద్ధతతో వున్నదన్నారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ కృష్ణన్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో చెక్కు పరిశ్రమలను ప్రారంభించడానికి పుష్కలంగా అవకాశాలు వున్నాయన్నారు.

చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ రాజాజీ స్వాగతం చెప్పారు. పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పరిశ్రమల అభివృద్ధి కేంద్రాలలో ఒక దానిగా తిరుపతిని నిర్మించారని 74.30 లక్షల రూపాయిల సెట్టుబడితో 35 పరిశ్రమలు ఇక్కడ నెలకొల్పబడతాయని ఆయన అన్నారు. (స్వ.వి)

కృష్ణా జిల్లాలో కుటుంబ నియంత్రణ

బందరు, మే 17: కృష్ణాజిల్లాలో 1973—74 సంవత్సరంలో 14175 కుటుంబ నియంత్రణ చికిత్సలు చేశారు. 26 వేల శస్త్ర చికిత్సలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 822 లూపులు ఆదనంగా అమర్చారు. అయిదు లక్షల నిరోధాలు పంచిపెట్టారు. 1974—75 కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ముమ్మరంగా జరుపదలచారు.

రాష్ట్రంలో గోధుమ కంట్రోలు ఉత్తరువు ఎత్తివేత

హైదరాబాద్, మే 17 : ఆంధ్రప్రదేశ్ గోధుమ (వాణిజ్యం కంట్రోలు) ఉత్తర్వు 1973ను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర నిర్ణయం పట్ల యిలా జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాల వ్యాపారుల లైసెన్సింగ్ ఉత్తర్వు నిబంధనల సమసరించి గోధుమ వాణిజ్యం క్రమబద్ధం గావిస్తారు. టోకు వ్యాపారులు నిల్వ వేలు స్థిరంగా, చిల్లర వ్యాపారివద్ద 200 క్వింటాళ్లు నిలవ ఉండవచ్చు.

జంటనగరాలలో నిషేధాజ్ఞలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 17 : జంటనగరాల పోలీసు కమిషనర్ నిన్నటినుంచి ఈనెల 23వ తేదీ వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఉత్తర్వు చేశారు.

అయిదుగురు వ్యక్తులు ఒకచోట గుమిగూడరాదని, మారణాయుధాలు చేతబట్టుకుని తిరగరాదని ఆయన పేర్కొన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానం బడ్జెట్ : పాలకవర్గం ఆమోదం

తిరుమల, మే 14 : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గం ఈ నెల 13, 14 తేదీలలో ఇక్కడ సమావేశమై 1974—75 బడ్జెట్ అంచనాలను పరిశీలించి ఆంగీకరించింది

మొత్తం రాబడి 8 కోట్ల 41 లక్షల 13 వేల 440 రూపాయలు కాగా మిగులు 469 వేల 10 రూపాయలు చూపబడింది

పాత బస్సులను అమ్మివేతర్వాత కొత్తగా 36 బస్సులు కొనటానికి రు50 లక్షలు కేటాయించారు టి.టి.డి. కృష్ణపురక్షేత్రం అభివృద్ధికి లక్ష రూపాయలు కేటాయించారు.

కల్యాణి రిజర్వాయరు పథకానికి రు 50 లక్షలు, కుమారధార సీటినరధార పథకానికి రు. 5 లక్షలు, రవాణాశాఖ నిర్వహణకు రు 25 లక్షలు కేటాయించారు

మూగ, చెవిటి, గ్రుడ్డి వారికి పాఠశాల ప్రారంభించడానికి లక్షరూపాయిలు, సామూహిక వివాహాల నిర్వహణకు లక్ష రూపాయలు, తాళ్ళపాకలో దేవాలయాల అభివృద్ధికి, అన్నమాచార్య దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు కేటాయించారు.

టి. టి. డి. రవాణాశాఖకు ఈ ఏడాదిలో రు 25 లక్షలు రాబడి ఉండగలదని అంచనా.

భగవద్దర్శనం చేసుకొనటానికి రుసుములు తీసుకొనడం ద్వారా రు 89 లక్షల 30 వేలు, లడ్డూల అమ్మకం ద్వారా రు 4లక్షలు లభించగలవని అంచనా

అర్చనల ఖర్చు రు 63.54 లక్షలకు పెరగనున్నదని అంచనా.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి రు. 15 లక్షలు, తిరుపతి మునిసిపాలిటీకి రు 5.2 లక్షలు, తిరువానూరు పంచాయితీకి రు 75 వేలు కేటాయించారు

టి. టి. డి. ఇంజనీరింగు శాఖకు ఖర్చు 153 వేల 250 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. టి. టి. డి. డిస్పెన్సరీలో సామగ్రి ఏర్పాటు రు 145 వేలు కేటాయించబడింది.

టి. టి. డి. కళాశాలలో లేబరేటరీ సామగ్రి, లైబ్రరీ పుస్తకాలకు 8.46 లక్షలు కేటాయించారు

———:o:———

లంచంపట్టినందుకు ఏడాది జైలుశిక్ష

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, మే 17 : నిజామాబాద్‌లోని ఉద్యోగసాధక కేంద్రంలో గణాంక విభాగం అసిస్టెంట్‌గా పనిచేసిన శ్రీ జి. ఎ. రసూల్‌కు లంచగొండితనం అరోపణలపై హైదరాబాద్‌లోని ప్రత్యేక న్యాయమూర్తి యిటీవల ఒక ఏడాది జైలుశిక్ష విధించారు

నిజామాబాద్‌లో జిల్లా పంచాయితీ కార్యాలయంలో ఒకఇంటర్వ్యూకు హాజరు ఏంటదానికి నిజామాబాద్‌కు చెందిన శ్రీ రమేంద్రనాథ్ అనే వ్యక్తినుంచి 1970 డిసెంబరు 5న ఉంచుకు రు 40 సొమ్ము తీసుకున్నట్లు చేసి సెల్లబడింది. ఈ కేసుపై రాష్ట్ర లంచగొండి నిరోధక విభాగంవారు దర్యాప్తు జరిపారు

———:o:———

తిరువూరులో సాహితి సమావేశం

తిరువూరు, మే 17 : స్థానిక 'అభ్యుదయ వేదిక' ఆధ్వర్యం సాహితీ సమావేశం ఇటీవల జరిగింది. సభకు శ్రీ గోపాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ట్రయినింగ్

రేడియో మెకానిక్స్, స్టెనో టైపిస్ట్, సెక్రటరీ అండ్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వబడును. పూర్తి వివరాలకు 50 పైసల స్టాంపులు పంపగలరు. అడ్రసు పంపగలరు.

A. P. T. T. College (Recognised) Tilak Road, Tirupati.

మిషనరీ

మోడ్రన్ పద్ధతుల అండతో: శ్రేష్ఠమైన, సరసమైన పర్సనల్ మిషనరీ (చేతులు, డ్రిల్లింగులు, వెల్డింగ్ (బాయ్‌లర్‌వర్క్స్, గైడ్‌పుండర్లు, షీటర్లు, స్టీల్ (మెస్సులు), పింటింగ్ (షెడ్, సిమిల్) మిషన్లు పొందండి. దక్షిణ ఇండియా యంతటా వేలాది సంఖ్యలో ఈ యంత్రములు పనిచేయుచున్నవి. మమ ఏండ్లు పూచీవందలాది మిషనులుసంసిద్ధముగానున్నవి. మా షో రూమునకు విచ్చేయండి. స్వయంగా సంప్రతి పొందండి. పైర్ పర్చేస్ విధానంకూడా వెంటనే లభించును. 28వ, పోస్ట్ ఆఫీసు పిరి, మదరాసు—1.

కృష్ణాజిల్లా పరిషత్

టెండరు నోటీసు

R.C.No.8446/74 B11

కేర్ ఫుడ్ మెటీరియల్ లారీల ద్వారా ఒక సంవత్సర కాలము రైల్వే స్టేషను నుండి, జిల్లాపరిషత్తు గోదాములకు, జిల్లాపరిషత్తు గోదాము నుండి 17 పంచాయతి సమితులకు స్కూలు వేయుటకు సీలు చేయబడిన టెండరులు జిల్లాపరిషత్తు ఉపకార్యదర్శి గారికి తి. 28—5—1974 సాయంత్రం 2.00 గంటల వరకు రిజిస్టరు పోస్ట్ ద్వారానాని, స్వయంగానాని అందజేయవలెను. ధరావతుగా రు. 500/ అక్షరాల అయిదు వందల రూపాయలు కృష్ణాజిల్లా పరిషత్ ఎడ్యుకేషన్ ఫండ్రుకు చలాన కట్టి సదరు చలాను జతపరచవలయును. మరిగా వివరములు షెడ్యూలులో జతపరచి ఉండును.

తి. 23.5.1974 నుండి తి.25.5.74 వరకు ఆఫీసు పనివేయు వేళలో రు. 5.15 చెల్లించిన టెండరు షెడ్యూలు య

కాకినాడ ప్రాంతంలోని చక్కెర వ్యాధిగ్రస్తులకు మహదవకాశం

ఉప్పు, పంచదార నిషేధంలేదు — దేనికి కాలముతో నిషేధం లేదు.

హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ ఎస్. ఎం. కాద్రి కాకినాడ టిడిపి విఎస్‌లాడ్జి (కృష్ణరాయ్ స్ట్రీట్)లో నేటి ఉదయం 9 గంటలనుండి 20 సోమవారం సా. 6 గం. వరకు క్యాంపు చేస్తున్నారు. చక్కెరవ్యాధి (డయాబిటిస్) బాధితులు కొద్దిరోజుల వైద్యంతోనే గుణం కనిపించగల వారిపంకపారంపర్యా మొదలైన మహాత్తర విధానముతో సూతన శక్తి జీవితమును పొందండి. ఇటువంటి సదవకాశము మరల లభించదు.

21—5—74 నుండి శ్రీ ఎస్. ఎం. కాద్రి టూరు ప్రోగ్రాము

1.	తుని	21 నుండి 23 వరకు	విశ్వనాథ్ లాడ్జి (సినిమా థి.)
2.	యలమంచిలి	24 నుండి 26 వరకు	హోటల్ మనోరమ (మెయిన్‌రోడ్.)
3.	అనకాపల్లి	27 నుండి 29 వరకు	శ్రీనివాసాడ్డి (జి. టి. రోడ్.)
4.	విశాఖపట్టణం	30 నుండి	హోటల్‌పూటి (డాబా గార్డెన్స్.)

ఆదివారముతోనూ సంప్రదించు వేళలు: ఉ: 9 నుండి 1 గంట, సా: 4నుండి 7వరకు.
హెడ్డాఫీసు: యాకుతేపుర, హైదరాబాద్—500023. **ఎం.ఎస్.పాషా**, మేనేజరు

Suvarna

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నల్గొండజిల్లా దేవిరెడ్డి గూడెంలో గృహాలు, పట్టాలు పంచిపెట్టినప్పుడు తీసిన ఈ చిత్రంలో మంత్రులు శ్రీ రామచంద్రారెడ్డి, ఎం. వి. కృష్ణారావు, భూములదాత శ్రీ ఎం. వెంకటనారాయణరెడ్డిగార్లను చూడవచ్చు.

రాష్ట్రస్థాయిలో త్వరలో కాంగ్రెస్ రాజకీయ పాఠశాల

ఏలూరు, మే 17: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం త్వరలో రాష్ట్ర స్థాయిలో రాజకీయ పాఠశాలను నిర్వహించనున్నట్లు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ఆంధ్రపత్రిక విలేకరికి వెల్లడించారు. ఇందు నిమిత్తం రాజకీయ శాస్త్రవేత్తలతో మాట్లాడడం పూర్తయిందని బహుశా రాబోవు జూన్ మాసాంతంలో ఖరారు ఏర్పాటు కావచ్చునని అన్నారు. జిల్లా స్థాయిలో కూడా నిర్వహించబడతారాని ఆయన అన్నారు.

త్వరలో నిర్మాణం కాబోవు జిల్లా కాంగ్రెసు సంఘాలలో ప్రధాన పదవులకు మెరుగుపడిన కులాలకు, బలహీన వర్గాల వారికి ప్రాధాన్యత యిచ్చే ఆలోచన ఏమైనా వుందా అని ప్రశ్నించగా, అటువంటి ఆలోచన ఏమీ లేదని వారు స్పష్టం చేశారు. చిత్తశుద్ధిగల కాంగ్రెసు కార్యకర్తలను కులాలతో, వర్గాలతో నిమిత్తం లేకుండా వారి శక్తి సామర్థ్యాలని బట్టి మాత్రమే పదవులకు నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెసులో విభిన్న దోరణులున్న కార్యకర్తలందరినీ కలుపుకొని ఒకే త్రాటిపైన నడిపించేందుకు పి. సి. సి. ఏదైనా కార్యక్రమాన్ని రూపొందించిందా అన్న ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ వీరమాచనేని అటువంటి ప్రత్యేక కార్యక్రమమేమీ లేదని తెలియజేశారు. అఖిలభారత కాంగ్రెసు ఆదే శానుసారం అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వానికి కార్యకర్తలు సహకరించేలా చూడడం తప్పించి అందరినీ సమన్వయ పరచేందుకు వేరే ప్రత్యేక కార్యక్రమం ఏమీ లేదన్నారు. స్వ.వి

—:o:—

వాణిజ్య పన్నుల శాఖ సిబ్బంది సంఘం కొత్త కార్యవర్గం

కర్నూలు, మే 17: ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నులశాఖ ఎస్. జి. ఒ., నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ప్రథమవార్షికోత్సవం ఈ నెల 11, 12 తేదీలలో ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో శ్రీ పి. సరహారిశాస్త్రి అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకట్రావు, సంయుక్త అధ్యక్షుడు: శ్రీ ఎం. భీమప్ప, ఉపాధ్యక్షులు: శ్రీ పి. గోపాలరెడ్డి, శ్రీ ఎస్. అప్పారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. వీరబ్రహ్మచారి, కార్యాలయ కార్యదర్శి: శ్రీ పి. పీచప్ప, సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎస్. మహబూబ్, శ్రీ ఎస్. బజయ్య, కోశాధికారి: శ్రీ పి. కృష్ణారెడ్డి, సహాయ వాణిజ్య పన్నుల అధికారుల జాబితా తయారు చేయడంలో సినియారిటీకి ప్రాధాన్యంయిస్తూ అన్నిడివిజన్‌లకు ఒకే పద్ధతిని అవలంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

—:o:—

గుంటూరు శేషేంద్రశర్మకు సన్మానం

కర్నూలు, మే17: కర్నూలు జిల్లా రచయితల సంఘం వార్షికోత్సవ సందర్భంగా శ్రీ గుంటూరు శేషేంద్రశర్మకు సన్మానం చేశారు. శ్రీ ఆనంద జానకిరామ్ అధ్యక్షత వహించారు. శ్రీ షేక్ దావూద్ స్వాగతం చెప్పారు. శ్రీ హీరాలాల్ పరిచయం చేశారు. (శ్రీయులు ఎం. డి. వెంకటసుబ్బయ్య కె. ఎస్. ఎస్. రాజు జానమద్ది హనుమచ్ఛాస్త్రి నాగబైరవకోటేశ్వరరావు, అప్పజోడు వెంకట సుబ్బయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ నరేంద్రదత్మ ఉచితతీతిని సమర్పించారు. శ్రీ టి. ఎస్. రాజున వందన సమర్పణ గావించారు. స్వ.వి

—:o:—

గంటి సూర్యనారాయణ చయనులు మృతి

విజయవాడ, మే 17: పుతాపూర్ణానందం సంతులుగారు స్థాపించిన వేద విద్యల్ ప్రచార్థక సభ ముఖ్య పరీక్షాధికారి శ్రీ గంటి సూర్యనారాయణ చయనులు తమ 59వ ఏట ఈ నెల 10 న ఇక్కడ మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు వున్నారు.

—:o:—

తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో పరిస్థితి

తాడేపల్లిగూడెం, మే 17: రైల్వే ఉద్యోగుల సమ్మెమూలంగా తాడేపల్లిగూడెం స్టేషనులో పార్సిళ్ళు, ఇతర సరకులబుకింగ్ రవాణాలు నిలిచిపోయాయి.

సమ్మెదారులకు మద్దతుగా బ్యాంకు ఉద్యోగులు ఆర్. టి. సి. ఉద్యోగులు మొన్న పనులకు వెళ్ళలేదు. (స్వ.వి.)

రైల్వే సమ్మెపై సంప్రతింపులు పునరుద్ధరణ: ప్రధానికి రాష్ట్ర స్వతంత్ర పార్టీ విజ్ఞప్తి

విజయవాడ, మే 17: ఆంధ్రరాష్ట్ర స్వతంత్రపార్టీ శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు అందరూ సమావేశం అయి గౌరవ ప్రధాని ఇందిరాగాంధీకి 14 వ తేదీన విజ్ఞప్తి పంపారు.

డియూ నాయకత్వంలో జరిగిన డాక్టర్ రంగారావు, ఆలూరి విజయానంద కామేశ్వరులు ప్రజలను ఈ సమావేశం అభినందించింది.

మిగతా నియోజక వర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం అనుసరించి ఇతరులకు విజయమని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసిన వాదం పూర్తిగా అవాస్తవమని సమావేశం గట్టిగా అభిప్రాయపడింది. ఆరుసూత్రాల పథకం విషయంలో వారు నిజంగా చిత్తశుద్ధితో వున్నట్లయితే దానిపై గవర్నర్ పాదిరిగా ఇక్కడ కూడా జనవాక్య సేకరణ జరిపాలని సమావేశం కోరింది.

బస్సేవ సంప్రదింపులు జరుగుతుండగా మరోవేపు రైల్వే నిబంధి నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తీసుకొన్న అభివృద్ధి నిరోధక, నియంతృత్వ చర్యలే చేశారో ప్రస్తుతపు దురదృష్టకరమయిన రైల్వే సమ్మెకు కారణమని సమావేశం అభిప్రాయ పడింది.

ధరల పెరుగుదల, నిత్యావసర వస్తువుల కొరత, బ్లాక్‌మార్కెటింగ్, తప్పు అర్థిక విధానాలు మొదలయిన వాటికి రైల్వే సమ్మె కారణమని చెప్పడంకన్నా ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా శాంతియుత పరిష్కారానికి అంగీకరించడంలేదని సమావేశం ఆరోపించింది.

భారత ప్రభుత్వం కనుక సత్వర పరిష్కారాన్ని నిజంగా కోరుకున్నట్లయితే, ప్రధానమంత్రి ప్రతిష్ఠకి కాకుండా ప్రజాతంత్రపద్ధతిలో సంప్రతింపులను పునరుద్ధరించి, కైదులోవున్న నాయకులందర్ని వెంటనే విడుదల చేయవలసిందని సమావేశం సూచించింది.

ఆంధ్రలోని మెనుకబడిన ప్రాంతాలకు నిధుల మంజూరును కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిర్దిష్టమయిన ప్రతిపాదన అందలేదని పార్లమెంటులో మంత్రులు చెప్పివున్నారని, ఆ విధంగానే కృష్ణాజలాల వివాదం వివేదిక విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం తెలపలేదని వార్తలు వచ్చాయని, పేటిన్నింటిని చూస్తుంటే ముఖ్యమంత్రి చేస్తున్న ప్రకటనలు ప్రజలను మభ్యపెట్టేందుకే పట్టించేవిగా వున్నాయని సమావేశం పేర్కొన్నారు.

ఇదే నిజం కాబట్టయితే రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి నిర్దిష్ట మయిన ప్రతిపాదనను ప్రకటించవలసిందిగా ముఖ్యమంత్రిని సమావేశం కోరింది. ఆ విధంగా జవాబ్ సంఘం నివేదికన్నా తెగిపోయి చెప్పబడుతున్న అభ్యంతరాలనుకూడా బహిర్గతం చేయవలసిందిగా సమావేశం విజ్ఞప్తి చేసింది.

ప్రకటన

వి. బి. సి. డిపాజిట్ స్కీము వారి మే నెల ఫలితాలు: 0488, 2216, 2225 1279, 2106. ఇట్లు,

విజయవాడ బాటింగ్ కంపెనీ.

ఏలూరు మున్సిపాలిటీ ఆర్థికపరిస్థితి మెరుగుదలకు చర్యలు

ఏలూరు, మే 17: రు. 8లక్షల లోటుతో వున్న ఏలూరు మునిసిపాలిటీ బడ్జెట్‌ను మెరుగు పరచేందుకు పలు లాభదాయక పథకాలను, పన్నుల పెంపుదల వంటి కార్యక్రమాలను ఖర్చులంగా అమలుజరుపుతున్నట్లు మునిసిపల్ కమిషనర్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం యిచ్చిన పట్టణ పౌర సమితితో వెల్లడించారు.

పంచనిటి కొరత నివారణ నిమిత్తం రు. 48 వేలతో పట్టణ బయట భాగంలో ఒక బోర్ త్రవ్వించామని కూడా వారు తెలిపారు.

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షత ఏర్పాటైన సక్రమంగా పన్నులు చెల్లించటం వంటి తమ విధులను తాము ఖచ్చితంగా నిర్వహించటం ద్వారా పౌరులు పట్టణ అభివృద్ధి విషయంలో అధికారులతో సహకరించాలన్నారు. సమాజం రు. 20 లక్షలు అప్పుల్లో వుండే మునిసిపాలిటీని యివ్వాళటి కి ఆర్థికంగా గణనీయమైన స్థాయికి తీసుకు రావటమే కాక, పట్టణాన్ని అన్ని విధాలా అందంగా తీర్చి దిద్దుతున్న కమిషనర్ కృషిని వారు శ్లాఘించారు.

మాజీ కవున్సిలర్లు శ్రీ ఆముదాల అప్పస్వామి, శ్రీ కొమ్మా రామచంద్రరావు, శ్రీ పుప్పు పెదమస్తాన్‌రావు, శ్రీ నగిరెడ్డి ఏరకయ్యలు ప్రసంగిస్తూ ఆన్యాయ కారణంగా తమ కౌన్సిలర్ పదవిలేని సమస్యా అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలను ప్రస్తుత కవిటిషనరు విజయవంతంగా అమలుజరిపారని పేర్కొన్నారు.

పౌరసమితి కన్వీనరు శ్రీ హనుమాన్‌పెట్టి రామారావు వందన సమర్పణ చేశారు. స్వ.వి

—:o:—

ఉనికి విద్యార్థుల ప్రతిభ

బందరు, మే17: కృష్ణాజిల్లా మండవల్లి సమీప ఉనికికి అప్పర్ ప్రయిమరీ స్కూలు విద్యార్థులు ఈ ఏడాది 7 వ తరగతి పరీక్షలకి నూరుశాతం ఉత్తీర్ణులయారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కంతేటి సుబ్బారావును స్థానిక ప్రముఖులు అభినందించారు.

ఈ సమితితో మల్లపరాజుగూడెం అప్పర్ ప్రయిమరీ పాఠశాలలో కూడా నూరుశాతం 7 వ తరగతిలో ఉత్తీర్ణులయినట్లు, జాతీయ ఉపాధ్యాయ సంఘం నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎస్. శివరామకృష్ణయ్య తెలియజేస్తున్నారు. స్వ.వి.

—:o:—

కారంచేడులో రాజకీయ పాఠశాల

విజయవాడ, మే 17: ప్రకాశంజిల్లా కారంచేడులో శ్రీ యార్లగడ్డ దుర్గాప్రసాద్ రావు ఆధ్వర్యాన యీ నెల 11 నుంచి 14 వరకు రాజకీయ పాఠశాల నిర్వహించబడింది. భారతదేశ రాజకీయ పరిణామం, గాంధియిజం, మార్క్సిజం, మొదలైన వాని గురించి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఇస్సయ్య, శ్రీ ఎం.వి. రామమూర్తి, శ్రీ కొల్లా సుబ్బారావు, శ్రీ కోగంటి రాధాకృష్ణమూర్తి, శ్రీ ఎస్.వి. బ్రహ్మం, ప్రసంగించారు.

శ్రీ సి.హెచ్. రాజారెడ్డి వందనసమర్పణ చేశారు.

—:o:—

కళాశాల వార్షికోత్సవం

గుంటూరు, మే17: గుంటూరు హిందూ కళాశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. శ్రీ టి. నాగభూషణం అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాలకవర్గం కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. ఆర్. సంతులు స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎం. గోపాలకృష్ణమూర్తి కళాశాల ప్రగతిని వివరించారు. శ్రీమతి కె. హేమలత బహుమతి ప్రదానంగావించారు. స్వ.వి.

—:o:—

ఆగమార్చక సంఘాల నాయకుల సమావేశం

తెనాలి, మే 17: సర్వాగమార్చకసంఘాల నాయకుల సమావేశం శ్రీ రుద్రపాక సుబ్బారావు అధ్యక్షతన ఈ నెల 14న ఇక్కడ కాకుమాను శంకరుని సత్రంలో జరిగింది. శ్రీ వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులుస్వాగతం పలికారు. శ్రీ డి. వి. ఎల్. నరసింహాచార్యులు, శ్రీ రుద్రపాక సుబ్బారావు, శ్రీ ఘంటసాల దుర్గాప్రసాదరావు ప్రసంగించారు.

శ్రద్ధాంజలి

కొమ్మరాజు వెంకటకృష్ణయ్యగారు పెదఆపుటుట్ల శ్రీ సీతారామస్వామి మరియు విశ్వేశ్వరస్వామివార్ల దేవస్థానాల మేనేజింగ్ ట్రస్టీ. రు. 14.5.1974 (మంగళవారం) ఉదయం స్వర్గస్థులైనారు. మాస్వర్గవాసుని పెదఆపుటుట్లలో 24.5.74న పెద్దకర్మజరుపబడును.

కొమ్మరాజు అనసూయమ్మ (భార్య)
కొమ్మరాజు మురళీ చక్రధర అప్పారావు (దత్త కుమారుడు)

జననం: 15—9—1913

స్థాపితం: 1911 ఫోన్: 32128 తంతి: 'KARIMBIDI'

బీడీచుట్టు కూలీ రేట్లు అదనంగా పెరిగినందు వలనను, ముడి సరకుల ధరలు అపరిమితంగా అధికమై పోయి నందు వలనను, కే. బి. మరియు కే. జే. బీడీల ధరలను యీ క్రింది విధంగా విధిగా వెంటనే మేనేజిమెంటు మార్పు చేయవలసివచ్చినది.

కరీం బీడీ (పెద్ద సైజు)

ఒక బస్తా 48 బండిల్సు గలవి (ఒక బండిల్‌నందు 480 బీడీలు)	రు. 290.00
480 బీడీలు గల ఒక బండిలు	రు. 6.10
24 బీడీలుగల ఒక చిన్న బండిలు	రు. 0.35

కరీం జూనియర్ బీడీ (చిన్నసైజు)

ఒక బస్తా 60 బండిల్సు గలవి (ఒక బండిల్‌నందు 480 బీడీలు)	రు. 300.00
480 బీడీలు గల ఒక బండిలు	రు. 5.10
24 బీడీలుగల ఒక చిన్న బండిలు	రు. 0.30

డిస్ట్రిబ్యూటర్లు, ఏజెంట్లు మరియు వాడుకదారులు రేట్లలో గల పై మార్పులను గమనించి యథాప్రకారంగా మేనేజిమెంటుతో సహకరింప కోరుచున్నారు.

మేనేజిమెంటు వారిచే ప్రకటించబడినది.

మెసర్స్ ఎం. జహూరల్ హక్
కరీం బీడీ ఫ్యాక్టరీ అండ్ ప్రెస్ నెం. 1,
55, బేసిన్ బ్రిడ్జి రోడ్, మద్రాసు—600021.

రేడ్ మార్కు 1911 లో ప్రవేశపెట్టబడినది టెలిఫోన్ నెం. 35690 తంతి: 'KINGBEEDI'

కె. బి. (కరీం బీడీ) లయొక్క సవరింపబడిన రేట్లు

ఉత్పత్తి ఖర్చులు అధికముగా పెరిగినందు వలననూ, బీడీలు చుట్టుటకు కూలీలు అధికమై నందువలననూ, మేము తేది 4—5—1974 నుండి మా కే. బి. (సీనియర్ సైజు) రేట్లు హెచ్చించవలసి వచ్చినదని మా అభిమానులకు, చిల్లర వర్తకులకు, డీలర్లకు యీ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

కె. బి. కరీం బీడీలు (సీనియర్ సైజు)

1) 480 బీడీలుగల 48 బండిల్సు లేక 23,040 పుండు ఒక బస్తా లోకు ధర (ఉచితముగా ప్యాకింగు మరియు డెలివరీ వస్తులు ప్రస్తుతపు ఇతరలాభము లన్నిటితో యెప్పటివలెనే వుండగలవు) రు. 290—00
2) 480 బీడీలుగల ఒక బండిలు ఒకటికి లోకు రేటు రు. 6—10
3) 24 బీడీలుగల ఒక చిన్న కట్ట చిల్లర రేటు రు. 0—35
4) 7 బీడీల వెల రు. 0—10
3 బీడీల వెల రు. 0—05

మా సరుకు విక్రయము అభివృద్ధి పర్చుటకు మేము ఇందుకు సంబంధించిన వారందరి సహకారమును అభ్యర్థిస్తున్నాము.

ఏ. సత్తార్ ఖాన్
ప్రొప్రయిటర్: కరీం బీడీ ఫ్యాక్టరీ
నెం. 55-సి. బేసిన్ బ్రిడ్జి రోడ్. మద్రాసు—600021.

మా డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా (ఏ.పి.) | మెసర్స్ ఏ. అబ్దుల్ కరీం & కం. పుల్లి (స్ట్రీట్) నిధి, విజయనగరం—1 (ఏ.పి.)

సాకిన్లు:
శ్రీ ఎ. వి. రామపులు, డాబా గార్డన్సు, విశాఖపట్నం.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

నేడే చూడండి!

విజయవాడ	... శ్రీ దుర్గా కళామందిరం
నెల్లూరు	... శేష్ మహల్
గుంటూరు	... నాజ్ థియేటర్
రాజమండ్రి	... అశోక్
కాకినాడ	... కల్పన
విశాఖపట్నం	... సరస్వతి
కడప	...సాయిబాబా మూవీలాండ్
అనంతపూర్	... శ్రీ కంఠం
కర్నూలు	... చాంద్

ఏవి ఎమ్ సమర్పించు

జైసే కో తైసా
ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: మురుగన్ కుమరన్
సంగీతం: R.D.బర్మన్
విజయ పిక్చర్స్